www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



ఎర్రవల్లి వ్యవసాయా క్షేత్రంలో తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎంపీలు సురేష్ రెడ్డి, దామోదర్ రావు, వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి ప్రశాంత్, మాజీ ఎంపీ సంతోష్ కుమార్,టీపీజెఎ రాష్ట్ర అధ్యక్షులు జి. భాస్కర్, పలువురు ప్రజాప్రతినిధులు. ఈ సందర్భంగా ఫొటో జర్నలిస్ట్ యూనియన్ ను అభినందించిన కెసిఆర్.

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 113 | బుధవారం | 19, ఫిబ్రవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## తెలంగాణను నంబర్ వన్
# సైబర్-సేఫ్ స్టేట్‌గా మారుద్దాం

- తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్‌గా మార్చాలి
- 1930 నంబర్ ను అందరికీ షేర్ చేయాలి.. ఇది 24/7 సైబర్ హెల్ప్‌లైన్
- సైబర్ నేరగాళ్లు గత ఏడాది రూ. 22,812 కోట్లు దోచుకున్నారు
- సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో సమాజంలో గందరగోళం
- ఫేక్ న్యూస్ అనేది మరో ప్రధానమైన ముప్పు
- హెచ్ఐసిసిలో సైబర్ సెక్యూరిటీ కాన్ క్లేవ్ - 2025 (షీల్డ్) ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






**హైదరాబాద్, ఫిబ్రవరి 18,(వార్తవేదిక సూర్య):** దేశంలోనే సైబర్ సేఫ్టీలో మన రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలపడమే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. డిజిటల్ సేఫ్టీ, ఫ్యూచర్ గురించి చర్చించేందుకు ఇవాళ షీల్డ్ 2025ని నిర్వహించుకుంటున్నాం. మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ను అభినందిస్తున్నా. తెలంగాణను నంబర్ వన్ సైబర్-సేఫ్ స్టేట్‌గా మార్చడానికి కలిసి పనిచేస్తున్న మీ అందరినీ ఇక్కడ కలుసుకోవడం సంతోషంగా ఉంది. దేశంలో సైబర్ నేరగాళ్లు గత ఏడాది రూ. 22,812 కోట్లు దోచుకున్నా రని ఒక అంచనా. ఇది మన ఆర్థిక వ్యవస్థకు, మన పౌరులకు ముప్పు. ఈ రోజుల్లో ఫేక్ న్యూస్ అనేది మరో ప్రధానమైన ముప్పు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో సమాజంలో గందరగోళం ఏర్పడుతుంది. సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ కోసం ఎకో సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు... మా ప్రభుత్వం నిపుణులు, ఐటి సంస్థలతో కలిసి పని చేయడానికి, అన్ని రకాల వనరులు సమకూరు స్తోంది. మనం తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్ గా మార్చాలి. 1930 నంబర్ ను అందరికీ షేర్ చేయాలని ప్రతీ ఒక్కరినీ కోరుతున్నా.. ఇది 24/7 సైబర్ హెల్ప్‌లైన్. పూర్తిస్థాయిలో పనిచేసే సైబర్ సెక్యూరిటీ బ్యూరో, పౌరులను రక్షించడానికి అంకితమైన సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి.మేం గత ఏడాది 7 కొత్త ప్రత్యేక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లను ప్రారంభించాం. ఈ సౌకర్యాలను ఏర్పాటు చేసిన DGP, సైబర్ బ్యూరో డైరెక్టర్‌ని ఈ సందర్భంగా నేను

మిగతా 2లో..

## తెలంగాణ స్టార్టప్‌లకు బ్రెజిల్‌లో అవకాశాలు

- బ్రెజిల్ స్టార్టప్‌లకు మన రాష్ట్రంలో అవకాశాలు
- బ్రెజిల్‌కు చెందిన గోయాస్ హబ్‌తో అవగాహన ఒప్పందం

**హైదరాబాద్, ఫిబ్రవరి 18,(వార్తవేదిక సూర్య):** స్టార్టప్‌ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ఒప్పందం చేసుకుంది. అంతర్జాతీయ స్టార్టప్ భాగస్వామ్యానికి టీ హబ్, బ్రెజిల్‌కు చెందిన గోయాస్ హబ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మంగళవారం హెచ్ఐసీసీలో గో యాస్ హబ్

మిగతా 2లో..





## గందరగోళం.. కాకిలెక్కలతో కాలం వెల్లదీస్తున్న సీఎం

- ప్రభుత్వానికి జల విధానం లేదా ?
- రైతుల గోడు పట్టదా... రేవంత్ రెడ్డి ?
- సాగుకు నీళ్లు లేక పంటలు ఎండుతున్నాయి
- కాంగ్రెస్ పార్టీకి రైతుల ఉసురు తగులుతుంది
- తక్షణమే మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగంలో తేవాలి
- మహిళలకు ఏమీ చేయని కాంగ్రెస్ ప్రభుత్వం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజం

**నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య):** ప్రభుత్వం సాగునీళ్లు ఇవ్వక రాష్ట్రంలో పంటలు ఎండుతున్నాయని, అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల గోడు పట్టడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటలు ఎండి రైతులు ఆందోళన చెందుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇంకా మాటలు చెబుతూ మభ్యపెడుతోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీకి రైతుల ఉసురు తలుగుతుందని శపించారు. తెలంగాణకు నీళు మలపాలన్న సోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదని, రాజకీయ కక్షతో మేడిగడ్డను వాడుకోక తెలంగాణను ఎండబెడుతున్నారని మండిపడ్డారు. మంగళవారం నాడు పెద్దగట్టు

మిగతా 2లో..



## రుణమాఫీ పేరుతో
# రైతులకు టోకరా



- కెసిఆర్ హయాంలో రైతు దర్జాగా బతికాడు
- ఇప్పుడేమో బిచ్చమేసినట్లుగా రైతుభరోసా
- 15వేలు అని చెప్పి అన్నదాతలను మోసం చేశారు
- ఏడాది దాటినా ఎవ్వరికీ ప్రయోజనం లేదు
- ఆమనగల్ రైతు ధర్నాలో కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 18,(వార్తవేదిక సూర్య):** పదేండ్ల పాటు కేసీఆర్ హయాంలో రైతు ఒక రాజులాగా బ్రహ్మాండంగా బతికాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పదిహేను నెలల కాలంలో రేవంత్ రెడ్డి సర్కార్ ఎవరికీ న్యాయం చేయలేదు. రైతు రుణమాఫీ, రైతుబంధు, తులం బంగారం, మహిళలకు రూ. 2500 రాలేదు. 420 హామీలిచ్చి దొంగమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాడని విమర్శలు గుప్పించారు. రంగారెడ్డి జిల్లా ఆమన్‌గల్‌లో ఏర్పాటు చేసిన రైతు దీక్షలో కేటీఆర్ ప్రసంగించారు. సొంత నియోజకరవ్గరం, సొంత తాలుకాలో కూడా ఒక్కపని చేయలేదు. సొంతూరికి, అత్తగారి ఊరికి ఏం చేసిండో అడుగదామని వచ్చానని కేటీఆర్ తెలిపారు. రూ. 2 లక్షల రుణమాఫీ చాలా మందికి కాలేదు.

మిగతా 2లో..

## కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగరాదు

- ఎపి ప్రభుత్వం అక్రమంగా నీటిని తరలిస్తోంది
- నీటిపారుదలశాఖ మంత్రుల భేటీలోమంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 18,(వార్తవేదిక సూర్య):** కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగకుండా కేంద్రం తక్షణమే జోక్యం చేసుకోవాలని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కోరారు. ఏపీ ప్రభుత్వం కృష్ణాజలాలను అక్రమంగా తరలిస్తోందని, కేంద్రం అడ్డుకోవాలన్నారు. జయపురలో కేంద్ర జలశక్తిశాఖ ఆధ్వర్యంలో జరిగిన నీటిపారుదలశాఖ మంత్రుల సమావేశంలో పాల్గొన్న ఉత్తమ్.. నీటి నిల్వ సదుపాయాలు, నీటి సరఫరా నిర్వహణపై ప్రజెంటేషన్ ఇచ్చారు. కృష్ణా జలాల వినియోగాన్ని లెక్కించేందుకు టెలిమెట్రీ ఏర్పాటు చేయాలని కోరారు. 55 కిలోమీటర్ల పొడవునా చేపడుతున్న మూసీ పునరుజ్జీవ, అభివృద్ధి ప్రాజెక్టుకు కేంద్రం నిధులివ్వాలని.. గంగా, యమునా పునరుద్ధరణ తరహాలో మూసీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని మంత్రి అన్నారు. మూసీ వెంట ట్రంక్,

మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com

వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్, యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల, సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183



## కుంభమేళాలో పవన్ దంపతుల పుణ్యస్నానం

- తర్పణాలు వదిలి వస్త్రదానం చేసిన పవన్
- కుంభమేళాకు రావడం అదృష్టమని వ్యాఖ్య

**ప్రయాగ్‌రాజ్,ఫిబ్రవరి18(వార్త వేదిక సూర్య):** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కుటుంబ సమేతంగా ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో పర్యటించారు. మహా కుంభమేళాలో పాల్గొన్న ఆయన కుటుంబ సభ్యులతో కలిసి త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరించి గంగాదేవికి

మిగతా 2లో..



## జెఎన్‌టియూ విసిగా కిషన్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 18,(వార్తవేదిక సూర్య):** తెలంగాణ ప్రభుత్వం జేఎన్‌టీయూ హైదరాబాద్ యూనివర్సిటీకి వీసీని నియమించింది. వైస్ ఛాన్సలర్‌గా టీ.కిషన్ కుమార్ రెడ్డిని నియమించింది. వీసీ నియామకానికి సంబంధించిన ఫైల్ పై రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సంతకం చేయడంతో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జేఎన్‌టీయూ వీసీగా కిషన్ కుమార్ రెడ్డి.. పదవీ బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి మూడేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగనున్నారు. గతేడాది మే 21న ఖాళీ అయిన వర్సిటీ వీసీ పోస్టును భర్తీ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించినా సాంకేతిక కారణాల రీత్యా నియామక ప్రక్రియ వాయిదా పడింది. తాజాగా జేఎన్‌టీయూ హైదరాబాద్ యూనివర్సిటీకి పూర్తిస్థాయి వీసీని ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరో వైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో పలు యూనివర్సిటీలకు ప్రస్తుతం ఉన్న ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్‌ల స్థానంలో రెగ్యులర్ వీసీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.



## వేములవాడ ఉత్సవాలకు సిఎంకు ఆహ్వానం

**హైదరాబాద్,ఫిబ్రవరి18(వార్త వేదిక సూర్య):** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయంలో శివరాతరి ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మహాశివరాత్రి జాతర మహోత్సవానికి ఆహ్వానించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అర్చకులు, ఆలయ అధికారులు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జూబ్లీహిల్స్ నివాసంలో సిఎం రేవంత్‌ను కలిసి ఆహ్వాన పత్రం అందించారు. ఉత్సవాలకు రావాలని వేడుకున్నారు.

## తెలంగాణను నంబర్ వన్ సైబర్-సేఫ్ స్టేట్‌గా మారుద్దాం

(మొదటి పేజీ తరువాయి)

అభినందిస్తున్నా. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు TG-CSB బృందాన్ని అభినందిస్తున్నా. తెలంగాణను సైబర్ సేఫ్ స్టేట్ గా మార్చేందుకు మనమంతా కలిసి పని చేద్దాం. ఇది అత్యంత కీలక సదస్సు. నేరాల విధానం వేగంగా మారుతోంది. సమా జంలో వస్తున్న సవాళ్లను ఎదుర్కోవడానికి అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. సైబర్ క్రైంను నియంత్రించడంలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉంది. కానీ సైబర్ క్రైమ్ విభాగాన్ని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉంది. నేరం జరిగిన తరువాత పట్టుకోవడం కాదు. నేరం జరగకుండా నిరోధించేలా. కొంతమంది సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ ను ప్రచారం చేస్తున్నారు. ఫేక్ న్యూస్‌తో పాటు ఆర్థిక నేరాలను కూడా నిరోధించాల్సిన అవసరం ఉంది. సైబర్ క్రైమ్ నియంత్రణలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుదాం..

## తెలంగాణ స్టార్టప్‌లకు బ్రెజిల్‌లో అవకాశాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతినిధులతో చర్చలు జరిపారు. అనంతరం టీ హబ్ ఫౌండేషన్ సీఈవో సుజిత్, బ్రెజిల్లోని గోయాస్ స్టేట్ సైన్స్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ సెక్రెటరీ జోస్ ఫ్రెడెరికో లైరా నెట్టో ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంతో తెలంగాణ స్టార్టప్‌లకు బ్రెజిల్‌లో అవకాశాలు, అలాగే బ్రెజిల్ స్టార్టప్‌లకు మన రాష్ట్రంలో అవకాశాలు లభిస్తాయి. ప్రధానంగా అర్టిఫిషియల్ ఇంటె లిజెన్స్, ఐటీ, అగ్రి-టెక్, హెల్త్ కేర్, బయోటెక్, మైనింగ్ రంగాల్లో పరస్పర సహకారం పంచుకుంటాయి.

మార్కెట్ యాక్సెస్‌తో పాటు కెపాసిటీ బిల్డింగ్ ఇంక్యుబేషన్, సాంకేతిక భాగ స్వామ్యం, పెట్టుబడుల అవకాశాల మెరుగుదల వంటి కీలక అంశాలపై రెండు సంస్థలు కలిసి పని చేస్తాయి. మన దేశంతో పాటు బ్రెజిల్ స్టార్టప్ ఎకో సిస్టమ్‌ల మధ్య సంబంధాలను ఈ ఒప్పందం బలోపేతం చేయనుంది.

## కుంభమేళాలో పవన్ దంపతుల పుణ్యస్నానం

(మొదటి పేజీ తరువాయి)

పూజలు చేసి, హారతులిచ్చారు. ప్రయాగ్‌రాజ్‌లో కొనసాగుతున్న కుంభమేళాకు సామాన్యభక్తులతో పాటు ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఈ క్రమంలో ఆయన కుమారుడు అకీర నందన్ కూడా తండ్రి వెంటే ఉన్నాడు.
ప్రయాగ్ రాజ్ మహాకుంభమేళాలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దంపతులు పుణ్యస్నానం చేశారు. ఈ సందర్భంగా గంగానదికి పవన్ కళ్యాణ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు కుంకుమ, పువ్వులు సమర్పించి పవన్ కళ్యాణ్ దంపతులు హారతి ఇచ్చారు. పితృదేవతలకు తర్పణాలు వదిలి, బ్రాహ్మణులకు వస్త్ర దానం చేశారు. ఇది మనందరికీ గొప్ప అవకాశం అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. మనం భాష లేదా సంస్కృతి విషయంలో భిన్నంగా ఉండవచ్చు, కానీ ఒక మతంగా, మనం అంతా ఒక్కటే. మహా కుంభమేళాను నిర్వహించినందుకు యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వానికి నా కృతజ్ఞతలు. ఇక్కడికి రావాలనేది చాలా దశాబ్దాలుగా నాకున్న అతిపెద్ద కోరిక. ఈరోజు, నాకు ఇక్కడికి వచ్చే అవకాశం వచ్చిందని ఆయన అన్నారు.మహా కుంభమేళాలో భక్తుల ప్రవాహం ఏమాత్రం తగ్గడం లేదు. సోమవారం నాడు కూడా దాదాపు 1.35 కోట్ల మంది స్నానాలు చేశారు. ఇప్పటివరకు 54.31 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. మహా కుంభమేళా నుండి భక్తులను వారి గమ్యస్థానాలకు చేర్చడానికి రైల్వే ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. మరోవైపు, మహా కుంభమేళా మీదుగా ప్రతి గంటకు 8 కి పైగా విమానాలు ఎగురుతున్నాయి. ఈ క్రమంలో విమానయాన సంస్థలు తమ ప్రయాణీకులకు ఏరియల్ వ్యూ ఎక్స్ పీరియన్స్ ఇస్తున్నాయి.

## రుణమాఫీ పేరుతో రైతులకు టోకరా

(మొదటి పేజీ తరువాయి)

రైతుబంధు కూడా రాలేదు. టకీటకీమని పైసలు పడలేదు. గత 6 నెలల నుంచి అన్ని జిల్లాల్లో తిరుగుతున్నాం. గత పదేండ్లలో మోటార్లు కాలలేదు.. ట్రాన్స్‌ఫార్మర్లు పేలలేదు. అప్పుడు అప్పు అడిగే పరిస్థితి లేదు. నాట్లు వేసే నాటికి రైతుబంధు పడుతుండే. రేవంత్ రెడ్డి కొత్త పదం పట్టుకుని టకీ టకీమని పడుతాయ్ అన్నాడు. టకీ లేదు టుక్ లేదు అని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రైతుబంధు కేసీఆర్ బిచ్చమేసినట్లు రూ. 10 వేలు ఇస్తుండు.. నేను రూ. 15 వేలు వేస్తా అన్నాడు. కనీసం 10 శాతం మందికి కూడా రైతుబంధు ఇవ్వలేదు. ఒకేసారి రుణమాఫీ చేస్తా అని అన్నాడు. చారణా కూడా రుణమాఫీ చేయలేదు. 10 శాతం మందికి కూడా బోనస్ పడలేదు అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పాలనతో ఏ వర్గమూ సంతోషంగా లేదని కేటీఆర్‌అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని ఆ పార్టీ నేతలు మళ్లీ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు మళ్లీ మోసపోతే ఎవరూ కాపాడలేరన్నారు. 'కేసీఆర్ హయాంలో రైతు రాజులా బతికాడు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక సోనియాగాంధీ పుట్టినరోజు రెండుసార్లు వచ్చింది.. కానీ రుణమాఫీ 25 శాతం కూడా కాలేదు. 35 సార్లు ఢిల్లీ విమానం ఎక్కారు.. 35 పైసలూ తీసుకురాలేదు. అప్పులు కట్టలేదని రైతుల తలుపులు ఎత్తుకెళ్లారు.. రేపో మాపో పుస్తెలతాడు కూడా లాక్కెళ్లిపోతారు. ఓట్ల కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నేతలను నిలదీయాలి. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అని డ్రామాలు చేస్తున్నారు.

రేవంత్ రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి తెలియదు. సీఎం సొంత నియోజకవర్గం కొడంగల్‌తో పాటు సొంత ఊరు, అత్తగారి ఊరు కల్వకుర్తిలో ఏమైనా చేశారా? అని అడగడానికి ఇక్కడకు వచ్చాం. కులగణన పేరుతో బీసీలను రేవంత్‌రెడ్డి మోసం చేశారు' అని కేటీఆర్ ఆరోపించారు. మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గందరగోళం.. కాకిలెక్కలతో కాలం వెల్లదీస్తున్న సీఎం

(మొదటి పేజీ తరువాయి)

లింగమంతుల స్వామివారి జాతరలో ఎమ్మెల్సీ కవిత పాల్గొని చౌడమ్మ తల్లికి బోనం సమర్పించారు. లింగమంతుల స్వామి వారిని దర్శించుకున్న అనంతరం సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 199 టీఎంసీలతో బనకచర్లలో ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిందని, అనుమతులతో ఆ రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ప్రయత్నాలు చేస్తున్నారని, కానీ మన ముఖ్యమంత్రి మాత్రం కనీసం నాగార్జున సాగర్ ను కూడా మన ఆధీనంలోకి తీసుకురాలేకపోయారని విమర్శించారు. కాళేశ్వరం ద్వారా సూర్యాపేట జిల్లాలో కేసీఆర్ గోదావరి జలాలను పారించారని, కృష్ణా పరివాహక ప్రాంతంలోనూ గోదావరి నుంచి నీళ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ దని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో కోదాడ నియోజకవర్గానికి కాళేశ్వరం ద్వారా లక్షా 22 వేల ఎకరాలకు నీళ్లు అందించారని వివరించారు. ఇప్పుడు నీళ్లు ఎందుకు తేవడం లేదని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ప్రశ్నించారు. ఇప్పుడు నీళ్లు ఎందుకు తేవడం లేదో చెప్పాలని మంత్రి ఉత్తమ్ కు సవాలు విసిరారు. రాజకీయ కక్షతోనే మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదని ఇంజనీర్లు చెబుతున్నారని చెప్పారు. మరో 40 రోజుల పాటు నీళ్లు ఇస్తేనే పంటలు చేతికొచ్చే అవకాశం ఉంటుందని, అయినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నీళ్లు ఇవ్వడం లేదని ఎండగట్టారు. పోయిన ఏడు నీళ్లు ఇవ్వక సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో 4 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయిందని, నీళ్లు ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్లనే అప్పుడు పంటలు ఎండిపోయాయని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

సూర్యాపేట జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయంటే ఆ పాపం, ఉసురు మంత్రి ఉత్తమ్ కు తగులుతుందని స్పష్టం చేశారు. జిల్లా మంత్రియే కాకుండా సాగునీటి శాఖ మంత్రిగా ఉండి ఈ ప్రాంతానికి నీళ్లు ఇవ్వని మంత్రి ఉన్నా ఒకటే లేకున్నా ఒకటేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజంతా కేసీఆర్ ను తిట్టుకుంటూ తిరిగితే కాంగ్రెస్ నాయకులకు ఒరిగేదేమీ లేదని, ప్రజల కోసం పని చేయాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. కేసీఆర్ ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల ప్రేమతో పరిపాలించారని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఏ ఒక్క అంశంపై ఆలోచన చేయకుండా పాలిస్తున్నారని చెప్పారు. "14 నెలల్లో 30 సార్లు రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లారు. ఎవరు ఏమనుకున్నా ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకుంటా అన్నట్లుగా సీఎం వ్యవహరిస్తున్నారు. మహిళలకు ఒక్క కార్యక్రమాన్ని కూడా చేయని కాంగ్రెస్ ప్రభుత్వం. మహిళల అంశాలపై ముఖ్యమంత్రి కనీసం ఒక సమీక్ష చేయలేదు. మహిళలకు ప్రభుత్వం ఏమి చేయలేదు. ఏం చేశారో చెప్పడానికి ప్రభుత్వ పెద్దలు చర్చకు రావాలి" అని సవాలు చేశారు. కేసీఆర్ హయాంలో మహిళలకు పెద్దపీట వేశామని, మహిళా అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో మహిళలపై నేరాలు చేయాలంటే వెన్నులో వణుకుపుట్టేదని, కానీ ఇప్పుడు రాష్ట్రంలో మహిళలకు భద్రత లేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో మతకల్లోలం లేని ప్రాంతమే లేదని, కాంగ్రెస్ పార్టీ పాలనలో శాంతి భద్రతల సన్నగిల్లాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఏ వర్గానికి కాంగ్రెస్ చేసిందేమీ లేదని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ కోసం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారుని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎస్సీ, బీసీల జనాభాను తక్కువ చేసి చూపిస్తున్నదని ఎత్తిచూపారు. గందరగోళం.. కాకిలెక్కలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెల్లదీస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ గల్లా పట్టుకొని అడిగితే రైతు రుణమాఫీని ప్రభుత్వం ప్రకటించిందని, కానీ ఎవరికీ సంపూర్ణంగా రుణ మాఫీ కాలేదని చెప్పారు. రైతుభరోసా ఒక్కో గ్రామంలో సగం మంది రైతులకు కూడా రాలేదని అన్నారు. రైతులను కూడా మోసం చేస్తూ రేవంత్ రెడ్డి పైశాచికానందం పొందుతున్నారని విరుచుకుపడ్డారు.

# వైద్య, ఆరోగ్య శాఖకు అత్యంత ప్రాధాన్యత

**- రాజీవ్ ఆరోగ్యశ్రీకి సమృద్ధిగా నిధులు కేటాయిస్తాం**

**- వైద్య, ఆరోగ్య శాఖ ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రి దామోదర రాజనర్సింహ**



**హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):** పేద, మధ్యతరగతి వర్గాలు అత్యధికంగా ఆధారపడే వైద్య, ఆరోగ్య శాఖకు నిధుల కేటాయింపులో అత్యంత ప్రాధాన్యత ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన వైద్య, ఆరోగ్యశాఖ, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రీ బడ్జెట్ సమావేశంలో సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులకు పలు సూచనలు చేశారు. గత దశాబ్ద కాలంగా డ్రగ్స్, ఫుడ్ సేఫ్టీ, మెడికల్ ఎడ్యుకేషన్ విభాగాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రులు అభిప్రాయపడ్డారు. ప్రజా ప్రభుత్వం లో ఈ మూడు విభాగాలకు ప్రాధాన్యత ఇచ్చి రాబోయే రోజుల్లో బలోపేతం చేస్తామని తెలిపారు. డ్రగ్స్, ఫుడ్ సేఫ్టీ విభాగాలను ఆధునికీకరణ చేస్తాం అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కి రానున్న బడ్జెట్లో సమృద్ధిగా నిధులు కేటాయించి, పేద, మధ్యతరగతి వర్గాలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొస్తాం అన్నారు.

రానున్న ఏడాది కాలంలో రాష్ట్రంలో వైద్య కళాశాల భవనాలు, ఆసుపత్రుల నిర్మాణం పనులు పూర్తవుతాయని మంత్రులు తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకాలను పెద్ద సంఖ్యలో వినియోగించుకునేందుకు అధికారులు కృషి చేయాలని మంత్రులు ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ ప్లాంటోరియంలు నిర్మించే ఆలోచనలో ఉన్నట్టు మంత్రులు తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టియాన చొంగతా, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రెటరీ అహ్మద్ నదీమ్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్థిక శాఖ జాయింట్ సెక్రెటరీ హరిత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం రైతులకు శుభవార్త

**పంటల రక్షణకు మరో పథకం**

**పంటల రక్షణకు సోలార్ పెన్సింగ్ స్కీం పెట్టో యోచన**

**డ్రిప్, తుంపర సేద్య పరికరాల అందించేందుకు సిద్ధం**

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి**



**హైదరాబాద్,ఫిబ్రవరి18(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి సర్కార్ మరో శుభవార్త చెప్పనుంది. పంటల రక్షణ కోసం కొత్త స్కీం తీసుకురానుంది. దీంతో పాటు.. రైతుల అవసరాలకు సంబంధించిన పరికరాలను అందించే యోచనలో సర్కార్ ఉన్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. అడవి జంతువులు, కోతుల నుండి పంటల రక్షణకు సోలార్ పెన్సింగ్ స్కీంను ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. అంతేకాకుండా.. పామాయిల్‌తో పాటు ఇతర పంటలకు డ్రిప్, తుంపర సేద్య పరికరాలను అవసరం మేరకు రైతులకు అందించాలని ఆదేశాలు ఇచ్చారు. దీంతో పాటు.. రాష్ట్ర అవసరాలు తీర్చే విధంగా కూరగాయల సాగు పెంపునకు పెరి అర్బన్ క్లస్టర్లను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. జూన్ మొదటి వారంలోపు రాష్ట్రంలో మరో ఆయిల్ పామ్ కర్మాగారం అందుబాటులోకి రానుందని.. మరో రెండు ఫ్యాక్టరీల నిర్మాణ పనులు ఆరంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. అలాగే.. మెకడమియా పంట సాగుకు అవసరమైన పరిస్థితులను.. అనువైన ప్రాంతాలను అధ్యయనం చేయాల్సిందిగా ఉద్యానశాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రగతి చూపని ఆయిల్ పామ్ కంపెనీలపై చర్యలు ఆరంభించాలని.. ఇప్పటికే విశ్వతేజ ఆయిల్ పామ్ కంపెనీకి ఇచ్చిన అనుమతులు రద్దు చేసినట్లు మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. రైతులను ఆదుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం తాజాగా రైతు భరోసా నిధులను విడుదల చేసిన సంగతి తెలిసిందే.. మొత్తం మూడు ఎకరాల వరకు సాగులో ఉన్న భూములకు రైతు భరోసా నిధులు జమ చేశారు. మొదటగా ఒక ఎకరం ఉన్నవారికి, మరోసారి రెండు ఎకరాలు ఉన్నవారికి, ఈనెల 12న మూడు ఎకరాల ఉన్న రైతుల అకౌంట్లో రైతు భరోసా నిధులను జమ చేసింది.

## కుంభమేళాకు భారీగా భక్తుల రాక

**55 కోట్లు దాటినట్లు ప్రభుత్వం ప్రకటన**



**ప్రయాగరాజ్,ఫిబ్రవరి18(వార్త వేదిక సూర్య):** ప్రయాగ్‌రాజ్‌లో వైభవంగా కొనసాగుతోన్న కుంభమేళాకు ఊహించని రీతిలో భక్తులు తరలివస్తున్నారు. మంగళవారం సాయంత్రానికి 55 కోట్ల మందికి పైగా భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఓ ప్రకటనలో వెల్లడించింది. మానవ చరిత్రలో ఏ మతపరమైన, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమంలో ఇంత భారీగా జనం పాల్గొనలేదని పేర్కొంది. దేశ విదేశాల నుంచి భారీగా సామాన్యులు, ప్రముఖులు తరలి వచ్చి త్రివేణీ సంగ మంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. జనవరి 13న మొద లైన ఈ ఆధ్యాత్మిక సంబరం ఫిబ్రవరి 26వరకు కొనసాగనున్న విషయం తెలిసిందే. భారత్‌లోని 110 కోట్ల మంది సనాతనుల్లో దాదాపు సగం మంది పవిత్ర గంగానదిలో స్నానం ఆచరించారని తెలిపింది. ఫిబ్రవరి 26నాటికి ఈ సంఖ్య 60 కోట్లు దాటే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తొలుత కుంభమేళాకు 45 కోట్ల మంది మాత్రమే వస్తారని అంచనా వేయగా.. ఊహించని రీతిలో భక్తులు పోటెత్తుతుండటం గమ నార్హం. ఫిబ్రవరి 14 నాటికే 50 కోట్ల మార్కును అధిగమించి.. తాజాగా 55 కోట్ల మార్కును చేరుకుంది. జనవరి 29న మౌని అమావాస్య రోజే దాదాపు 8 కోట్ల మంది ప్రయాగ్‌రాజ్‌కు రాగా.. మకర సంక్రాంతి రోజున 3.5 కోట్ల మంది, జనవరి 30న రెండు కోట్ల మందికి పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు ప్రభుత్వం పేర్కొంది. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కుంభమేళాలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. సంబంధిత ఫొటోను ఆయన 'ఎక్స్'లో షేర్ చేశారు. మహా కుంభమేళా అనేది ప్రపంచంలోనే అతిపెద్ద మత, ఆధ్యాత్మిక వేడుక అన్నారు. సనాతన సంప్రదాయం, వారసత్వానికి ఇదో గొప్ప ప్రతీకగా పేర్కొన్నారు. దేశం ఆరోగ్యంగా, సౌభాగ్యంగా ఉండాలని గంగామాతను ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే గడ్కరీ దంపతులు కూడా పుణ్యస్నానాలు ఆచరించారు.

## కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరగరాదు

(మొదటి పేజీ తరువాయి)

సీవరేజ్ నెట్ వర్క్ కోసం రూ.4వేల కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌కు గోదావరి జలాలను తరలించే పనులకు రూ.6వేల కోట్లు ఇవ్వాలని కోరారు. కృష్ణా ట్రైబ్యునల్ తీర్పు త్వరగా వచ్చేలా కేంద్రం చొరవ తీసుకొని తెలంగాణకు న్యాయం చేయాలన్న ఉత్తమ్.. పాలమూరు - రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, సీతారామసాగర్ ప్రాజెక్టులకు నీటి కేటాయింపుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పనులు కొనసాగుతోన్న సాగునీటి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీతో రుణాలు సమకూర్చాలని, రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల్లో పూడికతీతకు అయ్యే వ్యయాన్ని కేంద్రమే భరించాలని కోరారు. మేడిగడ్డ ఆనకట్టకు సంబంధించి ఎన్డీఎస్ఏ విచారణ నివేదిక త్వరగా ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన కార్యాచరణ సూచించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## రంజాన్ మాసంలో ప్రత్యేక ఏర్పాట్లు

**అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం**

**హైదరాబాద్,ఫిబ్రవరి18(వార్త వేదిక సూర్య):** మార్చి 2వ తేదీ నుండి ప్రారంభమయ్యే రంజాన్ మాసంలో చేయాల్సిన ఏర్పాట్ల పై డా. బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీక్షా



సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రంజాన్ మాసంలో తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా.. జీహెచ్ఎంసీ రంజాన్ నెలలో నగరంలో పరిశుభ్రత విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. మసీదు, ఈద్గాల వద్ద ప్రత్యేక శానిటేషన్ బృందాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీధి దీపాలు మరమత్తులు, తాత్కాలిక లైట్లు ఏర్పాటు చేస్తామని జీహెచ్ఎంసీ కమిషనర్ చెప్పారు. అలాగే.. రోడ్ల మరమత్తులు పూర్తి చేస్తామని వెల్లడించారు. మక్కా మసీద్, రాయల్ మాస్క్, మిరాలం ఈద్గా వద్ద ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. రాత్రి సమయంలో దోమల నివారణకు జీహెచ్ఎంసీ ఎంటమాలజీ టీం ద్వారా ఫాగింగ్ చేస్తున్నట్లు తెలిపారు. అన్ని డిపా÷-టం÷-మెంట్స్ కలిపి ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ప్రత్యేక అధికారులను నియమించి సమన్వయం చేస్తున్నామని జీహెచ్ఎంసీ కమిషనర్ తెలిపారు. మసీదులు, ఈద్గాల వద్ద వాటర్ ప్యాకెట్స్ ఏర్పాటు, తాగునీటి అవసరాల దృష్ట్యా ప్రత్యేక ట్యాంకర్లు ఏర్పాటు.. మసీదులకు వెళ్లే దారిలో డ్రైనేజీల రిపేర్ పూర్తి చేస్తున్నామని వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. వేసవికాలం దృష్ట్యా విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో రంజాన్ నెలలో మొబైల్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. డిమాండ్ తగ్గ సప్లై ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







# బడ్జెట్ కోతలు వ్యతిరేకంగా ఎన్ఐఆర్డిపిఆర్ పెన్షనర్లు, కుటుంబాల నిరసన

## నిధులను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్

**గండిపేట్, ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య):** కేంద్ర బడ్జెట్ 2025-26లో సంస్థకు నిధులు నిలిపివేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకంగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్డీపీఆర్) ఉద్యోగులు తమ కుటుంబాలతో కలిసి నిరసన కవాతు నిర్వహించారు. ఎన్ఆర్డీపీఆర్ అకాడామీ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మహాత్మాగాంధీ విగ్రహానికి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకోని సంస్థ భవిష్యత్తును, దాని 223 మంది ఉద్యో గులను, 300 మందికి పైగా పెన్షనర్లను రక్షించడానికి ఆర్థిక సహాయాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఒకప్పుడు గ్రామీణ విధానానికి అధిపతిగా పరిగణించబడే ఇన్స్టిట్యూట్ కార్యాచరణ ఉనికితో విడిపోవడానికి ప్రభుత్వం సిద్ధమవుతున్నప్పటికి వారి పెన్షన్లు రక్షించబడుతున్నందున ప్రస్తుతం సేవలందిస్తున్న ఉద్యోగులకు సంఘీభావం చూపించడానికి పెన్షనర్లు చేసిన ఒక కాల్పనిక నిరసన ఇదిగా నిలిచిందన్నారు. 65 సంవత్సరాలుగా, ఎన్ఐఆర్డిపీఆర్ గ్రామీణాభివృద్ధిలో మార్గదర్శక శక్తిగా ఉంది, పంచాయతీ రాజ్ సంస్థలు(పిఆర్ఐలు) ప్రభుత్వ అధికారులు, ఎన్జీవోలు, గ్రామీణాభివృద్ధి నిపుణులకు క్లిష్టమైన శిక్షణ, విధాన మద్దతును అందిస్తుందన్నారు. సంస్థకు సున్నా బడ్జెట్ కేటాయింపు దాని భవిష్యత్తును అనిశ్చితిలోకి నెట్టివేసిందన్నారు. దాని శ్రామిక శక్తిని మాత్రమే కాకుండా గ్రామీణ సాధికారతకు అవసరమైన వేలాది శిక్షణ కార్యక్రమాలను కూడా ప్రమాదంలో పడేసిందన్నారు. ఎన్ఐఆర్డిపిఆర్‌ను కాపాడండి, గ్రామీణాభివృద్ధిని కాపాడండి, గ్రామీణ భారతదేశాన్ని విడిచిపెట్టవద్దు వంటి సందేశాలతో కూడిన బ్యానర్లు పట్టుకోని నరసనకారులు ప్రభుత్వ నిర్లక్ష్య నిర్ణయాన్ని ఖండించారు. చాలా మంది ఉద్యోగులు తమ ఉద్యోగ భద్రతపై తీవ్ర భయాన్ని, వేధనను వ్యక్తం చేస్తున్నారన్నారు. జీతాలు, వైద్య ప్రయోజనాలు, అలవెన్సులు అన్ని ప్రమాదంలో ఉన్నాయని తెలుపుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం మనస్సు మార్చుకోని ఎన్ఐఆర్డిపిఆర్‌ను యధావిధంగా కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ జ్యోతిస్ సత్యపాలన్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ సి.ధీరజనా, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాజాకుమార్ సిన్హా, జాయింట్ సెక్రటరీ డాక్టర్ సి.కీర్తిరెసన్, కోశాధికారి డాక్టర్ శ్రీనివాసజ్జా, కమిటీ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కొప్పోల్ జాతర ఏర్పాట్లపై సమీక్ష

**పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 18, (వార్త వేదిక సూర్య):** మహ శివరాత్రి పర్వదినం సందర్భంగా శ్రీ కొప్పోల్ ఉమా సంగమే శ్వర దేవాలయ ఆవరణలో నిర్వహించే జాతర ఏర్పాట్లపై తహసీల్దార్ గ్రేసీబాయి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యా లయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 25 నుండి నిర్వహించే కొప్పోల్ జాతర ఉత్సవాలు ఈనెల 28 వరకు నాలుగు రోజుల పాటు జాతర ఉత్సవాల సందర్భంగా నిర్వహించాల్సిన ఏర్పాట్లపై పోలీస్, వైద్య, విద్యుత్, శాఖ అధికారులు, గామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడారు. కొప్పోల్ ఆలయం చుట్టూ పంట పొలాలు ఉన్నందున కొత్తపేట చౌరస్తా వద్ద వాహనాలు నిలిపే విధంగా చూడాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మంచినీటి సౌకర్యం, అన్నదానం కార్యక్రమం చేపట్టాలన్నారు. ప్రజలకు వైద్య సేవలందిస్తూ రాత్రి వేళలో సైతం పోలీసు బంధో బస్తు నిర్వహించాలన్నారు. మద్యం దుకాణాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. శాంతి బధ్రతల పరిరక్షణ కోసం ఆలయ కమిటీతో పాటు పరిసర గ్రామాల ప్రజలుసహకరించాలన్నారు. బండ్ల ఊరేగింపు సమయంలో ఆయా గ్రామాల గ్రామ పెద్దలు పర్యవేక్షించి ఎడ్ల బండ్లను వరుస క్రమంలో పంపాలన్నారు.



గుండంలో క్లోరినేషనను ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టాలని జాతర సమయంలో విద్యుత్ కోతలు లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు.

బండ్లు తిరుగు సమయంలో అందుబాటులో ఉన్న గ్రామ సేవకులు, పంచాయతీ కార్యదర్శులు నియమించి శాంతి బధ్రతలు పరిశీలిస్తామన్నారు. రెవెన్యూ సిబ్బందితో పాటు పోలీసు సిబ్బంది శాంతిబధ్రతలు పరిశీలిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఐ శంకర్, వైద్యాధికారి శరీపొద్దిన్, వికాస్, ఆలయ కమిటీ సభ్యులు పద్మ బాపిరాజు, రాజశేఖరెడ్డి, పరమేశ్వర్రెడ్డి, సీతారామరావు, కందుకూరి రవిందర్, గాండ్ల సంగమేశ్వర్, సతీష్ గౌడ్, శంకర్ గౌడ్, ప్రభులు సార్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా పార్క్‌లో జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

**ధంతలపల్లి,ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య):** 6 గ్యారంటీల అమలకై ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ ఇందిరా పార్కులో జరిగే ధర్నా కు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న. దంతాలపల్లి. ఎస్ డి ఎల్ సి. కార్యదర్శి చిర్ర యాకన్న మాట్లాడుతూ సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 20వ తారీఖున హైదరాబాదులో జరుగు ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మాట్లాడారు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ అమలుపరచటంలో పూర్తిగా విఫలమైందని రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ రైతుల ఖాతాలో వేస్తామన్న రైతుబంధు ఎకరంకు 15000 ఇస్తామన్నారు.ప్రతి మహిళా ఖాతాలో 2500 రూపాయలు ఇందిరమ్మ ఇండ్లు. భూమిలేని నిరుపేదలకు 12000 ఇస్తామన్నారు రేషన్ కార్డులు ప్రతి నెల 4000 రూపాయల పెన్షన్లు వివిధ రకాల పెన్షన్లుఆరు గ్యారం టీలు 420 వాగ్దానాలు చేసి అందరికీ అందిస్తామని మాయ మాటలు చెప్పి అరచేతిలో స్వర్గం చూపించి అన్ని వర్గాల ప్రజలందరినీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో వీరి కపట నీతిని ప్రజలందరూఅర్థం చేసుకొని తగినవిధంగా బుద్ధి చెప్పాలని కోరుతూ వీటి అమలుకై ఈనెల 20 తారీఖున హైదరా బాదులో జరుగు భారీ ప్రదర్శన బహిరంగ సభ ఇందిరా పార్క్‌లో ధర్నాకు ప్రజలు పెద్దవేత్తుగా పాల్గొని జయప్రదం చేయాలని ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఎస్కే సాజన్ శివాజీ వెంకటయ్య మల్లయ్య వీరభద్రం వీరమల్లు రాములు రాజయ్య.తదితరులు పాల్గొన్నారు.







# విజయవంతంగా ముగిసిన యువజన కాంగ్రెస్ శిక్షణ శిబిరం

**ఎల్ బి నగర్, ఫిబ్రవరి 18(వార్త వేదిక సూర్య):** శ్రీమతి సోనియమ్మ కుటీరంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి యువజన కాంగ్రెస్ శిక్షణ శిభిరం మంగళవారం ముగిసిది. ఈ సందర్భంగా

ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి యువజన కాంగ్రెస్ నాయకులకు దిషా నిర్దేశం చేసిన ఏఐసీసీ కార్యదర్శి మహబూబ్ నగర్ పార్లమెంట్ ఇంచార్జ్ చల్లా వంశీ చంద్ రెడ్డి, టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్, ఏఐసిసి మెంబర్ డాక్టర్ కోట నీలిమ, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి,ఫిషర్స్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి ముదిరాజ్ మరియు బడంగ్ పేట మున్సిపాలిటీ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి నాయకులకు ఘన స్వాగతం పలికిన యువజన కాంగ్రెస్ నాయకులు.

ఈ సందర్భంగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ.గత రెండు రోజులుగా శిక్షణ శిభిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ..

యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కోసం సైనికుల్లా పనిచేయాలని అన్నారు.గత రెండు రోజులుగా శిక్షణ శిభిరంలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని క్రింద స్థాయి యువజన కాంగ్రెస్ నాయకులకు వివరించాలని తెలిపారు.అదేవిధంగా రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం యువజన కాంగ్రెస్ కీలక పాత్ర పోషించాలని, యువజన కాంగ్రెస్ నాయకులంతా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి సారద్యంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ప్రజలకు వివరిస్తూ అందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు.ప్రతి ఒక్క యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, తమ తమ జిల్లాల్లో నియోజకవర్గాల్లో క్రమ శిక్షణతో మెదులుకోవాలని సూచించారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించడమే తమ ధ్యేయం

## బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బ్యాగరి విష్ణువర్ధన్

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోని పరిష్కరించేలా అధికారుల దృష్టికి తీసుకువెళ్తున్నామని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బ్యాగరి విష్ణువర్ధన్ అన్నారు. వట్టినాగులపల్లి 2వ వార్డులో ట్రాన్స్‌ఫార్మర్ కరెంటు పోవడం, రావడం ఇలా ఎన్నో ఇబ్బందులు జరుగుతున్నాయన్నారు. సమస్యను ఏఈ దృష్టికి తీసుకువెళ్లామని ఆయన ఆదేశాల మేరకు మంగళవారం సిబ్బంది మరమ్మత్తుల పనులను చేపట్టారన్నారు. కేబుల్ వైర్ ఫీజులు, కేబుల్ బోర్డు పాతవి తొలగించి పూర్తిగా కొత్త లైన్‌లను వేశారన్నారు. దీంతో సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికిందన్నారు. అనేక రోజులుగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తాము ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామన్నారు.



ఈ కార్యక్రమంలో బక్కని సాయికుమార్, బ్యాగరి విక్రం తదితరులు పాల్గొన్నారు.




# అమెరికా దుశ్చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం...

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్

**సికింద్రాబాద్,ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య):** అమెరికాకు వలస వెళ్లిన భారతీయులను ఆ దేశం ఖైదీల్లా చూస్తోందని,ఈ దుశ్చర్యను బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ అమెరికా నుంచి వందలాది మంది భారతీయులని బంధించి వారిని యుద్ధ విమానాల్లో తీసుకురావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అమెరికాలో వలసదారులుగా ఉన్న భారతీయులను కాళ్లు, చేతులకు సంకెళ్లు వేసి యుద్ధ ఖైదీల్లాగా పంపించడం తగదన్నారు. యుద్ధంలో పట్టుబడిన ఖైదీలను కూడా గౌరవంగా చూడాలన్న నిబంధనలు ఉన్నాయని గానీ అమెరికా మాత్రం నిరంకుశంగా వ్యవహరిస్తోందని లింగంగౌడ్ అన్నారు.భారతీయుల పట్ల అమెరికా దుశ్చర్యను పూర్తిగా ఖండించి, వెంటనే ట్రంపు చేసే నిరంకుశ విధానాలకు స్వస్తి పలికే విధంగా ప్రధానమంత్రి, విదేశాంగ శాఖ మంత్రి అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో, చర్చలు జరిపి వారి విధానాలకు స్వస్తి పలకాలన్నారు.



# వట్టినాగులపల్లి గ్రామస్తులకు కరెంటు మీటర్లు కేటాయించాలి

## - వట్టినాగులపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మైలారం ప్రదీప్‌కుమార్

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** విద్యుత్ మీటర్లు కేటాయించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వట్టినాగులపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మైలారం ప్రదీప్‌కుమార్ అన్నారు. వట్టినాగులపల్లిలో గత 10 సంవత్సరాలుగా కరెంటు మీటర్స్ ఇవ్వకపోవడంతో ప్రజల సమస్యను మంగళవారం ఇబ్రహీంబాగ్ డిఈ,



ఏడిఈలను కలిసి వినతిపత్రం సమర్పించారు. కొత్త మీటర్స్ ఇష్యూ చేయాలన్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారులను కలిసి విన్నవించిన ఏ ఒక్కరు స్పందించడం లేదన్నారు. వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించారని త్వరలోనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో టింకు, మైలారం ప్రేమ్‌కుమార్, బి.రాము, డి.వినోద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఓ వ్యక్తి తీవ్ర గాయాల గురై మృతి చెందిన సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తప్పిన ప్రకారం నార్సింగి ప్రాంతానికి చెందిన లక్ష్మణ్ (50) మంగళవారం మధ్యాహ్నం నార్సింగ్ బస్టాండ్ ప్రాంతంలో రోడ్డు దాటుతున్నాడు. ఈ సమయంలో ఏపీ11జెడ్7549 బస్సు డ్రైవర్ అతివేగంగా వచ్చి లక్ష్మణులు ఢీకొట్టాడు. ఈ ఘటనలో ఆయన తలకు తీవ్ర గాయం కావడంతో రక్తస్రావం అధికంగా జరిగింది. విషయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన లక్ష్మన్ను ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# మెకానిక్ షెడ్‌లో అగ్ని ప్రమాదం

**గండిపేట్ ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య):** గగన్‌పహాడ్ పారిశ్రామికవాడలోని ఓ మోకానిక్ షెడ్‌లో మంగళవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. మెకానిక్ షెడ్‌లో అకస్మాత్తుగా మంటలు అంటుకోవడంతో దట్టమైన పోగలు కమ్ముకోని మంటలు వ్యాపించాయి. స్థానికులు గమనించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకోని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. షాట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండవచ్చునని అగ్నిమాపక సిబ్బంది వెల్లడించారు.

# మాజీ కౌన్సిలర్ ఉషారాణిని సన్మానించిన ఆశావర్కర్లు

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** ఆశావర్కర్ల సమస్యల పరిష్కారంలో తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని నార్సింగి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఉషారాణి సూచించారు. నార్సింగి గ్రామంలోని హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆశావర్కర్లు కౌన్సిలర్ ఉషారాణిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆశావర్కర్లకు అండగా ఉంటూ వారి పక్షాన పరిష్కారాలు చూపించేందుకు సిద్ధంగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు లత, శంకరమ్మ, అరుణ, సుజాత, జ్యోతి, కవిత తదితరులు పాల్గొన్నారు.







# సేవాలాల్ మహారాజ్ ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలి

## ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలి : జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 18(వార్త వేదిక):** శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత ఆశయాలను సాధిస్తూ ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి ఎదగాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం



శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని రావిభద్ర రెడ్డి గార్డెన్స్ నందు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సంత్ సేవాలాల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్, బంజారా ఉత్సవ కమిటీ ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన



సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సద్గురు సంతా సేవాలాల్ మహారాజ్ ఆశయాలను, వారి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని జీవితంలో భారత పౌరులుగా ఉన్నత స్థాయికి ఎదగాలని, ముఖ్యంగా ఆర్థికంగా ఎదగాలంటే ఎటువంటి చెడు వ్యసనాలకు గురికాకుండా మంచి మార్గంలో నడవాలని అన్నారు. సంత్ సేవాలాల్ బంజారా వారి కొరకే కాకుండా యావత్ జాతికి కూడా ఆయన మార్గదర్శం అన్నారు. ముఖ్యంగా పేద స్థితి నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తరతరాలు మార్చేది చదువు ఒక్కటే అని కలెక్టర్ హితవుపలికారు. జీవితంలో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజంలో ఒక మంచి పేరు తెచ్చుకొని, తల్లిదండ్రులకు ఒక మంచి పేరు తెచ్చే విధముగా విద్యార్థులు చదవాలని, జీవితంలో ముఖ్యంగా పదవ తరగతి అనేది చాలా కీలకమైనదని దానికి అనుగుణంగా జిల్లాలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి పదవ తరగతి చదివే విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శోభ రాణి, టిజివో కోశాధికారి ఉపేందర్ రెడ్డి, తహశీల్దార్, ఎంపిడిఓ, బంజారా ఉత్సవ కమిటీ, తదితరులు పాల్గొన్నారు.

# నేటి సమస్యలు లేకుండా కార్యచరణ రూపొందించాలి

**- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యంత్రాంగానికి సూచన చేసిన సిఎస్ శాంత కుమారి**

**- కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, (వార్త వేదిక సూర్య):** వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలనీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా



ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో



రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జడ్పీ సీఈఓ శోభా రాణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


# ఎస్.సి కులాలకు రిజర్వేషన్లలను అమలు చేయాలి

**- వనం శాంతి కుమార్**

**మోత్కూరు ఫిబ్రవరి 18( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలంలోని పాటిమట్ల గ్రామంలో 2010 సం.. వరకు ఎస్.సి కులాలకు గ్రామపంచాయతీ వార్డులలో రెండు వార్డులు సుమారుగా 40 ఏళ్ళు నుంచి ఎస్..సి.రిజర్వేషన్లు ఉండే దని ఆ తర్వాత జరిగిన జనాభా లెక్కలలో ఎస్.సి కులాల సంభం దించి తప్పుడు లెక్కలతో గ్రామపంచాయతీ ఎన్నికలో ఎస్.సి లకు రిజర్వేషన్లు లేకుండా పోయిందని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం శాంతి కుమార్ ఆవేదన వ్యక్తంచేశారు. మంగళవారం నాడు విలేకరులతో మాట్లాడారు. ఈ తప్పుడు జాబితా వాళ్ళ 2013 సం.. గ్రామపంచాయతీ ఎన్నికలతో పాటు 2014 సం..లో సమగ్ర కుటుంబ సర్వేతో చేపట్టిన నాటి కేసీఆర్ సర్కారు 95 కుటుంబాలే ఉన్నాయని తేల్చి అందులో 38 మంది మాత్రమే జనాభా ఉందని తప్పుడు జాబితాలో రూపొందించడంతో 2019 సం.. లో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలో ఎస్.సి.



రిజర్వేషన్లు లేకుండానే పాలక వర్గం ఏర్పాటు అయ్యిందని ఇది ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కులగణనలో ఎస్.సి.కులాల సంభందించి అన్ని వివరాలు నమోదు చేసుకున్నారని, ఇందులో 100 కుటుంబాలు ప్రక్కగా ఉన్నారని..సుమారుగా 400 మంది జనాభా నమోదు చేసుకున్నారన్నారు. గత పాలక ప్రభుత్వాలు తప్పుడు లెక్కలతో ఎస్.సి జనాభా చూపించడం వల్ల గత 15 ఏళ్లుగా ఎస్. సి లకు రావాల్సిన సంక్షేమ పథకాలు ఏ ఒక్కటికి నోచుకోలేదన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గతంలో మాదిరిగానే ఎస్.సి. కులాలకు జనాభా ధమాషా ప్రకారం గ్రామపంచాయతీలో వార్డులలో గతంలో మాదిరిగానే రిజర్వేషన్లు కేటాయించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఓ.ఎస్.డి విద్యాసాగర్ కు వినతిపత్రం అందజేసినట్లు శాంతి కుమార్ చెప్పారు.తమ విజ్ఞప్తి వెంటనే పరిగణనలోకి తీసుకొని తగు విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.






# లింగమంతుల జాతరకు పోటెత్తిన భక్తులు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య):** సూర్యాపేట జిల్లాలో ప్రసిద్దిగాంచిన శ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరలో భాగంగా మూడవరోజైన మంగళవారం చంద్రపట్నం కార్యక్రమం కన్నుల పండుగగా కొనసాగింది. పసుపు కుంకుమ లతో అలంకరించి పంచవర్ణములతో వేసిన చంద్రపట్నం పై దక్షిణం దిక్కున లింగమంతుల స్వామి వారిని, ఉత్తరం దిక్కున మాణిక్యమ్మ దేవి ని కూర్చోబెట్టి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా యాదవ పూజార్లు శ్రీ లింగమంతుల స్వామి కళ్యాణం కథ ను, శ్రీ కృష్ణుడి చరిత్రపై పాటలు పాడుకుంటూ ఎంతో వైభవంగా జరిగిన కార్యక్రమాన్ని భక్తులు ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా యాదవ పూజార్లతో కలిసి దేవాలయ కమిటీ చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్ మాట్లాడుతూ చంద్రుడు ఆకాశం లో నిండుగా ప్రకాశించే పౌర్ణమి రోజు అంటే శ్రీ లింగమంతుల స్వామి వారికి ఇష్టమైన రోజు కాబట్టి ప్రతి పౌర్ణమి కి భక్తులు ఇక్కడికి వచ్చి స్నానం చేసి తడిబట్టలతో దర్శనం చేసుకొని నిద్రిస్తే కోరిన కోరికలు తీరుస్తాడని భక్తుల నమ్మకం.

చాలా సంవత్సరాల నుండి ప్రతి రెండేళ్లకి ఒక్కసారి మాఘశుద్ధ పౌర్ణమి రోజు నుండి ఐదు రోజులు జరిగే జాతరకు తెలుగు రాష్ట్రాలే కాకుండా చుట్టుపక్కల ఐదారు రాష్ట్రాల నుండి కుల మతాలకి అతీతంగా వచ్చి స్వామి వారి దర్శించుకొంటారని అదే ఆనవాయితీ ప్రకారం కోరిన కోరికలు తీర్చే శ్రీ లింగమంతుల స్వామి వారి జాతర ఫిబ్రవరి 16 నుండి 20 వరకు ఐదు రోజులు పాటు అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే స్వామి వారిని దాదాపు లక్షలాది మంది దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం గుట్ట చుట్టూ పరిసర ప్రాంతాలలో నిరంతరం పారిశుధ్య కార్మికులు శుభ్రం చేస్తున్నారని, త్రాగు నీటి వసతి, భక్తుల కొరకు చలవ పందిర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలీస్ శాఖ వారు వాహనాలను దారి మళ్ళించి ట్రాఫిక్ ని నియంత్రిస్తున్నారని, లక్షలాది మంది భక్తులు వచ్చిన అందరికి స్వామి వారి దర్శనం జరిగేలా క్యూ లైన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఆర్టిసి జాతర కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను భక్తులు అధికంగా వినియోగించుకొంటున్నారని, భక్తులకి ఎలాంటి అసౌకర్యం కల్గించకుండా జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మెంతేబోయిన, తండు వంశీయులు, భైరాని తేరాచీరల యాదవ పూజార్లు, దేవాలయ పాలకవర్గం, తదితరులు, పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**- నియోజకవర్గ అభివృద్ధి పై చర్చ**

**- సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ను మంగళవారం నాడు జూబ్లీహిల్స్ లో నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులు వేముల వీరేశం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ముఖ్యమంత్రితో నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. అలాగే నియెజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతి వివరించినట్లు, దానికి ముఖ్యమంత్రి సానూకులంగా స్పందించినట్లు తెలిపారు.



## కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీనివాస్


**మోత్కూరు, ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ఉద్యమకారులు , బి.ఆర్.ఎస్.అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను మంగళవారం నాడు ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో మర్యాద



పూర్వకంగా కలిసినట్లు బి.ఆర్. ఎస్ మోత్కూరు మండల సోషల్ మీడియా కన్వీనర్ , (బి.ఆర్. ఎస్.యూత్ విభాగం జిల్లా నాయకులు) బందెల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రం కోసం కేసీఆర్ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని రాష్టానికి సాధించారని.ఆ ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. 10ఏళ్ళ సీ.ఎం.గా చేసిన కేసీఆర్ విశేష పరిపాలన అందించిన ఆయన ప్రజల గుండెల్లో నిలిచారని అన్నారు.కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా నిండా నూరేళ్ళు జీవించాలని శ్రీనివాస్ ఆకాంక్షించారు.

## జిల్లా అదనపు ఎస్పీకి మాజీమంత్రి జగదీష్ రెడ్డి పరామర్శ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య):** సూర్యాపేట జిల్లా అదనపు ఎస్పీ మేకా నాగేశ్వరా రావు సతీమణి నూతన్ ఫ్లవర్ సోమవారం సాయంత్రం ఎల్ బి నగర్ కామినేని అస్పత్రి లో తుదిశ్వాస విడిచారు. ఆమె గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కన్ను మూశారు. విషయం



తెలుసుకున్న మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## బి.జె.పి. బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి గెలిపించాలి

**మోత్కూరు,ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య):** నల్లగొండ, వరంగల్ , ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని బా.జ.పా. మండల కో..ఆర్డినేటర్ గౌరు శ్రీనివాస్ గుప్తా అన్నారు. మంగళవారం నాడు బా.జ.పా. స్థానిక నాయకులు మోత్కూరులో ఉపాధ్యాయుల ఇంటింటికి తిరిగి



ప్రచారం చేశారు ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ .ఈనెల 27న జరిగే ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ సరోత్తమ్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓట్లతో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బా.జ.పా.జిల్లా నాయకులు కొనతం నాగార్జున్ రెడ్డి, పట్టణ అధ్యక్షురాలు చాద మంజుల, మాజీ అధ్యక్షుడు పోచం సోమయ్య, మండల అధ్యక్షుడు గుదే మధుసూదన్, పట్టణ నాయకులు కందుకూరి ప్రకాష్ , జినుకల దశరథ , మహేందర్ తదితరులు పాల్గొన్నారు.




# 2008 డి.ఎస్.సి సెలెక్టెడ్ మెరిట్ అభ్యర్థిగా ఏదునూరి బిక్షం ఎంపిక



**మోత్కూరు, ఫిబ్రవరి 18( వార్త వేదిక సూర్య):** డి.ఎస్.సి ఉద్యోగానికి ఎంతో శ్రమించి కష్టపడి వ్రాసి రిజల్ట్ కోసం ఎదురుచూస్తున్న సమయంలో కొంతమంది వ్యక్తులతో తమ ఉద్యోగానికి జి.ఓ.28 తో ఆగిపోయిందని 2008 డి.ఎస్.సి. మెరిట్ సెలెక్టడ్ ఎంపికైన ఉపాధ్యాయులు ఏదునూరి బిక్షం ఆవేదన వ్యక్తంచేశారు. మంగళ వారం నాడు మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ జి.ఓ 28తో యాదాద్రి జిల్లాలో 24 మంది నష్టపోయారని తమకు జరిగిన హైకోర్టు ఆశ్రయిస్తే 2008 డి.ఎస్.సి. ఆగిపోయిన మెరిట్ సెలెక్టడ్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయడంతో తనకు మోత్కూరు మండలం అనాజీపురం గ్రామంలో మండల ప్రాధమిక ఉన్నత పాఠశాల( ఎం.పి.పి.ఎస్) లో రిపోర్ట్ ఇచ్చారని నేడు ఎం. ఈ. ఓ. తెలియపరిచి పాఠశాలలో జాయిన్ అయ్యినట్లు సంతోషం వ్యక్తం చేశారు 17 ఏళ్ల క్రితం ఉద్యోగానికి ఎంపికై జీవితం స్థిరపడాలని అనుకున్నప్పటికి తమ ఆశలు ఆడియశలు అయ్యేలా పరిస్థితి ఏర్పడిందని..చివరికి న్యాయస్థానం ధ్వారా విజయం సాధించడం పట్ల ఉపశమనం కల్గించిందన్నారు.

# పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

**మోటకొండూరు,ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య):** రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు మోటకొండూరు పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు రికార్డులను పరిశీలించారు ఇసుక అక్రమ రవాణలను అరికట్టాలని ఆదేశాలు జారీ చేశారు.సైబర్ నేరాలు ,దొంగ తనాలు జరుగకుండా



నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. అనంతరం మోటకొండూరు మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం చేపట్టబోయే పోలీసు స్టేషన్ భవన నిర్మాణ సముదాయ స్థలం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిపి రాజ్ చంద్ర అడిషనల్ డీ సీ పీ లక్ష్మీనారాయణ ,ఎ సి పి రమేష్ కుమార్, సి ఐ కొండలరావు, ఎస్ ఐ ఉపేందర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మోటకొండూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా భాస్కరుని రఘునాథరాజు

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేస్తా
- ఎన్నికకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే,మండల అధ్యక్షుడు,సీనియర్ నాయకులు కృతజ్ఞతలు
- కాంగ్రెస్ పార్టీ మోటకొండూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు
- మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తు , ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తా



**మోటకొండూరు,ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య):** మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండల కేంద్రానికి చెందిన భాస్కరుని రఘునాథ రాజు ఎన్నికయ్యారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి వారికి నియామక పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ పార్టీ



బలోపేతానికి కృషి చేస్తా అన్నారు.స్థానిక సంస్థలు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తా అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చడంలో కీలకపాత్ర పోషిస్తా అని అన్నారు.ఎన్నికకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు, మండల అధ్యక్షుడు,మండల,గ్రామ నాయకులకు, పెద్దలకు,యువతకు ప్రత్యేకంగా కృత్షతలు తెలిపారు.ఆయనకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు,అఖిల పక్ష పార్టీల నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

# కోర్టు తీర్పు ఉత్తర్వులతో డిఎస్‌సి 2008 సెలెక్టెడ్ మెరిట్ అభ్యర్థులు ఆనందవ్యక్తం

**గుండాల వార్త వేదిక సూర్య ఫిబ్రవరి బుధవారం 18:** యాదాద్రి భువనగిరి జిల్లా లో 24 మంది కి ఉద్యోగాలు మండల వనరుల కేంద్రం గుండాల విద్యాధికారి ఎం. అగ్గిరాములు సార్ చేత ఎస్. జి. టి టీచర్ గా విధుల లో ముత్యం. సుధాకర్, కంచె, తిరుపతి చేరికతో ఆనందవ్యక్తం చేశారు.

జీవో నెంబర్ 28తో నష్టపోయిన బి. ఎడ్ సెలెక్టెడ్ మెరిట్ అభ్యర్థులుమండల ప్రాధమిక పాఠశాల రామారం(సుధాకర్.ముత్యం), మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గుండాల (కంచె.తిరుపతి) నియమితులు అవడం గుండాల మండల ప్రజలు సంతోష వ్యక్తంతో శుభాకాంక్షలు తెలిపారు.




# వారానికి ఒక ఎకరమే.. రైతుభరోసా పంపిణీలో వాయిదాల పర్వం

## గుండాల మండల సుద్దాల సీనియర్ సీపీఐ రైతు సహాయ కార్యదర్శి ఎలా కృష్ణరి

**గుండాల, ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య):** ఈ సందర్భంగా సుద్దాల సీనియర్ సీపీఐ రైతు సహాయ కార్యదర్శి ఎలా కృష్ణరి ప్రారంభించి 22 రోజులైనా 3 ఎకరాల వరకే అందిన సాయం ఈ నెల 12 తర్వాత మళ్లీ నిలిచిన పెట్టుబడి సాయం పంపిణీ నాలుగెకరాల ఊసెత్తని ప్రభుత్వం పూర్తయ్యేదెప్పుడని రైతుల ఆవేదన రైతుభరోసా పంపిణీలో వాయిదాల పర్వం .రైతు భరోసా పరిస్థితి ఒక అడుగు ముందుకు.. నాలుగు అడుగులు వెనక్కి అన్నట్టు తయారైంది. ఒక ఎకరానికి జమ చేసిన తర్వాత మళ్లీ వారం గడిస్తే గానీ మరో ఎకరానికి జమకాని పరిస్థితి నెలకొన్నది. ఈ నెల 12వ తేదీన మూడెకరాలకు రైతుభరోసా జమ చేసినట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఈ లెక్కన 13న నాలుగెకరాల రైతుల ఖాతాల్లో సాయం జమ కావాలి. కానీ, ఆరు రోజులు గడుస్తున్నప్పటికీ నాలుగు ఎకరాల రైతులకు భరోసా అందించే విషయమై సర్కారు ఊసెత్తడం లేదు. యాసంగి రైతుభరోసా పంపిణీని ప్రారంభించి 22 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు మూడెకరాల వరకు మాత్రమే పూర్తయింది. ఈ



సీజన్‌లోనూ గత యాసంగి మాదిరిగానే పంటల కోతల సమయంలో జమవుతుందేమోననే చర్చ రైతుల్లో జరుగుతున్నది.

మూడెకరాలు నాలుగు వాయిదాలు ఇప్పటి వరకు మూడెకరాలకు పంపిణీ జరగగా.. సర్కారు నాలుగు వాయిదాలు వేసింది.

ఈ లెక్కన 13న నాలుగెకరాల రైతులకు రైతుభరోసా జమ కావాలి. కానీ, ఇప్పటికే ఆరు రోజులు గడుస్తున్నా.. నాలుగెకరాల రైతులకు రైతుభరోసా పత్తా లేదు.

బీఆర్ఎస్ హయాంలో రైతుబంధు పంపిణీ ప్రారంభమైన తర్వాత రోజుకు ఎకరం చొప్పున పదిహేను రోజుల్లో మొత్తం రైతులకు పెట్టుబడి సాయం జమయ్యేది. తమకు ఏ రోజున అందుతుందో రైతులే లెక్కలేసుకునేవారు. కానీ, కాంగ్రెస్ హయాంలో రైతుభరోసా పంపిణీపై ఏర్పడిన గందరగోళంతో రైతుల్లో ఆందోళన నెలకొన్నది. వాయిదాలపై వాయిదాలు వేస్తుండటంతో రైతుల్లో అసహనం పెరిగిపోతున్నది. మూడెకరాల రైతులందరికీ జమ కాలేదు

మూడెకరాల వరకు రైతులకు భరోసా జమ చేసినట్టు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. పది గుంటలు, ఎకరం, రెండెకరాలు గల రైతులు కూడా తమకు ఇంకా అందలేదని చెబుతున్నారు.ఇప్పుడు వారంతా లబోదిబోమంటున్నారు.

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు తెలిపిన నల్ల చంద్రస్వామి

**ఆత్మకూర్ (యం),ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య):** యస్సీ వర్గీకరణ సాధకుడు ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ను కలసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మార్పియస్ రాష్ట్ర నేత యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఇటీవల ప్రభుత్వం పద్మశ్రీ ప్రకటించిన సందర్భంగా ఎమ్మార్పియస్ యాదాద్రి భువనగిరి జిల్లా నేతలు హైదరాబాద్ లో కలసి దుశాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ

ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ప్రజాసేవకు పద్మశ్రీ వరించిందని నలభై ఏళ్ల ప్రజా జీవితం – ముప్పై ఏళ్ళ సామాజిక ఉద్యమం.అంటరాని జాతికి ఆత్మగౌరవం నేర్పిన నేత..ఆరోగ్యశ్రీ పథకం సృష్టికర్త...

వికలాంగుల పెన్షన్ల ప్రదాత వృద్దులు, వితంతువుల బతుకులకు దిక్కై తెలంగాణ అమరుల కుటుంబాల భరోసై..

తెల్ల రేషన్ కార్డుదారుల అన్నం మెతుకై..

ఆడ బిడ్డలకు సాంఘిక భద్రతను సాధించిన నాయకుడు మంద కృష్ణ మాదిగ అని ముప్పై ఏళ్లుగా సామాజిక మానవీయ ఉద్యమాలతో తెలుగు నేలను పునీతం చేసి కోట్లాది మంది పీడిత, తాడిత పేద ప్రజల కోసం ఎన్నో అరుదైన పథకాలను సాధించి పదవులు లేకుండా ప్రజలకు సేవ చేసిన త్యాగమూర్తి మాన్యశ్రీ





మంద కృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేయడం జరుగుతుంది అని అన్నారు.ముప్పై ఏళ్ల ఉద్యమాన్ని,నలభై ఏళ్ల ప్రజా జీవితాన్ని, కుల మతాలకు అతీతంగా ప్రజలందరికీ నిస్వార్థంగా సేవ చేసిన శ్రీ మంద కృష్ణ మాదిగను గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి యావత్తు మాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు చేస్తున్నామని ఇది మాదిగలకు, అణగారిన సమాజాన్ని పులకరింపజేసిన ఘట్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,యం యస్ పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, దుబ్బ దానయ్య మాదిగ,ఇటుకల దేవేందర్ మాదిగ, గోపాల్ దాస్ యాదగిరి మాదిగ, మైలారం రామకృష్ణ మాదిగ, సోలిపేట రామకృష్ణ మాదిగ, జెర్రీపోతుల కరుణాకర్ మాదిగ, సుంచు ప్రేమ్ మాదిగ, ఆకారపు లక్ష్మీ నారాయణ మాదిగ, వద్దిగళ్ల రాజు మాదిగ, కోళ్ల జహంగీర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరు మండలంలో 5 ఎంపీటీసీ స్థానాలకు ఎంపిక

**మోత్కూరు, ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య):** మోత్కూరు మండలంలో గత ఎన్నికల వరకు 4 స్థానాల ఎం.పి.టి.సి స్థానాలు ఉండగా ఈ స్థానిక సంస్థలకు 5 పెరగనుంది. గతంలో సదర్శపూరం పాటిమట్ల ,దాచారం, గ్రామాలకు కలిపి ( దాచారంఎంపీటీసీ గా) పొడిచేడు ఎంపీటీసీ పరిధిలో పొడిచేడు, అనాజీపురం, రెండు గ్రామాలు ఒక ఎంపీటీసీ గా (పొడిచేడు ఎంపీటీసీ) దత్తప్పగూడెం, పాలడుగు, ఎంపీటీసీ (దత్తప్పగూడెం ఎంపీటీసీగా) ముషిపట్ల, పనకబండ, రాగిబావి గ్రామాలకు( ముషిపట్ల ఎంపీటీసీ గా) ఇప్పటి వరకు ఉన్నాయి రాష్ట్రంలో అన్ని మండలాలల్లో 5 ఎంపీటీసీ తగ్గకుండా ఉండాలని ఇటీవల గెజిట్ జారీ చేయడంతో దాచారం ఎంపీటీసీ పరిధిలో ఉన్న గ్రామాలను పాటిమట్ల , సదర్శపూరం రెండు గ్రామాలను కలిపి (పాటిమట్ల






ఎంపీటీసీ గా ,) దాచారం ఒక్క గ్రామాన్ని ఒక ఎంపీటీసీ చేశామని ఎంపీడీవో బాలాజీ తెలిపారు మంగళవారం నాడు విలేకరులతో మాట్లాడుతూ మండల మొత్తం 5 ఎంపీటీసీ స్థానా లను ఖరారు చేసినట్లు చెప్పారు. మండలి ఓటర్ల లిస్ట్ జాబితా మోత్కూరు మండలంలోని పాటిమట్ల లో 1190 ,సదర్శపూరం 1006 ,దాచారం 1869, పొడిచేడు 1769, అనాజీపురం 1168, దత్తప్పగూడెం 1971, పాలడుగు 1970, ముషిపట్ల 988 పనకబండ 718, రాగిబావి 495 మొత్తం 27 బూత్‌లలో 13,144 ఓటర్లు ఉన్నట్లు ఎంపీడీవో బాలాజీ తెలిపారు.





# విద్యార్థులు పుస్తకాలతో స్నేహం పెంచుకోవాలి

## - సైకాలజీ మోటివేటర్ అచ్చుత్ రాజ్

**అల్వాల్ సుభాష్ నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు అవగహన కార్యక్రమం**

**మత్తు పదార్థాలు - అనర్థాలు , పుస్తకాల అధ్యయనం లాభాలు, మత్తు పదార్థాలు, గురువులపై గౌరవం తదితర అంశాలపై అవగాహన**

**పాల్గొన్న ఏం ఎన్ ఎస్ జిల్లా నాయకులు చక్కెర్ల నిలకంఠం**

**మేడ్చల్,ఫిబ్రవరి 18( వార్త వేదిక సూర్య):** విద్యార్థులు పుస్తకాలతో స్నేహం పెంచుకోవాలని సైకాలజీ మోటివేటర్ అచ్చుత్ రాజ్ అన్నారు మేడ్చల్ జిల్లా అల్వాల్ సుభాష్ నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు మత్తు పదార్థాలు – అనర్థాలు, పుస్తకాల అధ్యయనం లాభాలు, క్రమశిక్షణ, గురువులపై గౌరవం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలతో స్నేహం పెంచుకోవాలని,పుస్తకాలు మనల్ని జ్ఞానం వైపు నడిపిస్తాయని, విద్యార్థి దశలోనే చాలా మంది అబ్బాయిలు మత్తుపానియాలకు బానిసలు అవుతున్నారు

అలా కావద్దని, తల్లిదండ్రులతో ప్రేమగా ఉండి వారి ప్రేమను పొందాలని, పాఠశాలలో విద్యార్థులు టీచర్లకు రెస్పెక్ట్ ఇవ్వాలని,టీచర్ చెప్పిన జ్ఞానాన్ని విద్యార్థులు తమ మెదడు పదిల పరుచుకోవాలి అని సూచించారు .అలాగే సైకాలజీ స్టోరీస్ తో విధ్యార్థులు పలు విషయాలపై చక్కగా వివరించారు.ఈ కార్యక్రమంలో మూడ నమ్మకాల నిర్మూలన సంఘం (ఏం ఎన్ ఎస్) నాయకులు నీలకంఠం ,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులాలను రీసర్వే చేపట్టడం పట్ల హర్షం

**మోత్కూరు : ఫిబ్రవరి 18( వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో ఇటీవల కులగణన చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఈ కులగణన బీసీలకు అన్యాయం జరిగిందని బీసీ సంఘాలు ఇతర పార్టీల నుంచి అభ్యంతరాలు చెప్పడం రాష్ట్ర ప్రభుత్వం కులగణన లోనమోదుగాని వారికి రీ సర్వేకు అవకాశం కల్పించడం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు యాదవ్ హర్షం వ్యక్తం వేశారు మంగళవారం నాడు మోత్కూరులో విలేఖర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే కులగణన చేసి బీసీ జనాభా తేల్చుతామని 2023 సం.. అసెంబ్లీ ఎన్నికల ముందు తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల కులగణన చేపట్టారని తెలిపారు.రాష్టంలో, దేశంలో బీసీల పట్లసానుకూలంగా పార్టీ ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ నేనని అన్నారు.



విలేకరులు కావలెను:
వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును
పూర్తి వివరాలకు సంప్రదించగలరు.
పోలోజు శ్రీనివాసాచారి
చైర్మన్ & ఎడిటర్.
9985389183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY










## దేవరకొండ తెలుగుదేశం పార్టీలో అత్యధిక సభ్యత్వాల నమోదు

### మాజీ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య

దేవరకొండ,ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య): దేవరకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు మాజీ రాష్ట్ర అధ్యక్షుడు భక్కని నర్సింహులు ఆయనని కలిసి సన్మానం చేసినారు ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలపరుస్తుందని తెలంగాణలో పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయం అన్నారు ఆయన వెంట, చింతపల్లి మండల సీనియర్ నాయకుడు పొట్టబత్తుల విజయ్ కుమార్ (డాక్టర్) ,చింతపల్లి మండల మాజీ అధ్యక్షుడు దోటీ సంతోష్ , పీ. ఏ.పల్లి మండల మాజీ అధ్యక్షుడు సీత సీతారాములు యాదవ్, నేరేడుగొమ్ము మండల సీనియర్ నాయకుడు బోడ దనయ్య యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి బోర్డు సభ్యులు నన్నూరు నర్సిరెడ్డిని సన్మానించిన ఎల్వి యాదవ్

నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య): రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నల్గొండ అసెంబ్లీ ఇంచార్జి ఎల్ వి యాదవ్ ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డిని శాలువాతో సన్మానించడం జరిగింది, ఈ సందర్భంగా యల్ వి యాదవ్ మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీకి నర్సిరెడ్డి చేసిన సేవలను గుర్తించి వారికి అవకాశం కల్పించడం చాలా సంతోషం అని,వారు మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని కోరుకుంటున్నాను అన్నారు. ఇట్టి కార్యక్రమంలో నాయకులు గుండు వెంకటేశ్వర్లు, బక్కతోళ్ల ఇస్తారి, గోగుల నాగరాజు, గంగాధర్ స్వరాజ్,కంచనపల్లి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## కోనేరు ఆంజనేయులు మృతి బాధాకరం

### అండగా నిలిచి ఆర్థిక సాయం అందించిన స్నేహితులు

దేవరకొండ, ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య): కొండమల్లేపల్లి మండలంలోని పెండ్లిపాకల గ్రామానికి చెందిన కోనేరు ఆంజనేయులు అనారోగ్య కారణాల వలన మరణించడం జరిగింది.ఇతను స్నేహితులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండమల్లెపల్లి 2004 - 2005 10th క్లాస్ స్నేహితులు అందరు కలిసి ఆర్థిక సహాయం Rs.46000/-రూపాయలు మరియు 50 కేజీల బియ్యం వారి కుటుంబానికి



అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్నేహితులు సునమోని యాదయ్య, అనిమల్ల సురేష్,అందుగుల ఏడుకొండలు,బొడ్డుపల్లి శేఖర్, రామవత్ లచ్చిరం,బొంత కొండల్,మరేపల్లి మల్లేష్,కొర్ర రాజు,వాస్కుల శ్రీరాములు,వాస్కుల యాదయ్య,కుంచం వేణు,ఎలిమినేటి లచ్చయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## శ్రీ గోదాదేవి సమేత వెంటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల 18-21 వరకు

దేవరకొండ ఫిబ్రవరి 18 న్యూస్ (వార్తా వేదిక సూర్య): దేవరకొండ నియోజకవర్గం గుడిపల్లి మండలంలోని కోదండపురం గ్రామంలో బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. శ్రీ గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు 20వ తారీకు శ్రీ వెంకటేశ్వర స్వాముల వారి కళ్యాణం, 21వ తారీకు రథోత్సవము దాదాపు వారం రోజులపాటు ఈ కార్యక్రమాలు



నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు, అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కోలాట కార్యక్రమాలు, భజనలు, నిర్వహిస్తున్నట్లు ఈ బ్రహ్మోత్సవాలు మొత్తం కూడా పోలీసు వారి బందోబస్తు సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు.





## రెండవ విడత దళిత బంధు నిధులు విడుదల చేయకుంటే మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయం ముట్టడిస్తాం...

### - దళిత బందు సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కోగిలా మహేష్ డిమాండ్

నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకం రెండవ విడత అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ఇచ్చి నిధులు కేటాయించిందని ఎన్నికల నోటిఫికేషన్ వలన ఆగిపోయిన నల్లగొండ నియోజకవర్గంలోని 1050 మంది దళిత లబ్ధిదారులకు వెంటనే నిధులు విడుదల చేయాలని దళిత బంధు సాధన కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కోకిల మహేష్ రాష్ట్ర ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నల్లగొండ అంబేద్కర్ భవనంలో దళిత బంధు సాధన కమిటీ ఉమ్మడి జిల్లా బాధితుల సమావేశం



బడుపుల శంకర్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ దళిత బంధు నిధులు విడుదలై నేటికీ దళిత లబ్ధిదారులకు అందించకపోవడం అన్యాయమని అన్నారు. రాష్ట్రంలో హుజూరాబాద్ మధిర నియోజక వర్గాలలో రెండవ విడత దళిత బంధు అమలు చేసి నల్లగొండ జిల్లాలో అమలు చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారినా దళితుల రాతలు మారలేదని దళితుల పేర మంజూరైన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులతో పెద్ద ఎత్తున పోరాడుతామని తెలియజేశారు. ఇప్పటికే రాష్ట్రస్థాయిలో మంత్రులకు అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామని తెలిపారు.అయినప్పటికీ స్పందించకపోవడం అన్యాయమని అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్లలో ప్రకటించిన ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ప్రకారంగా అంబేద్కర్ అభయ హస్తం పేరా 12 లక్షల రూపాయల పథకం ఏమైందని ప్రశ్నించారు. దళితుల కోసం ప్రకటించిన పథకాల అమలు చేయుటకు చిత్తశుద్ధి లేకపోవడం అన్యాయమని అన్నారు. నల్లగొండ ఉమ్మడి జిల్లాలో లబ్ధిదారుల ఎంపిక జరిగి ప్రొసీడింగ్స్ ఇచ్చి బ్యాంకులో అకౌంట్ లు ఓపెన్ చేసి కలెక్టర్ అకౌంట్లో నిధులు జమ చేసిన వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నల్లగొండ నియోజక వర్గం శాలిగౌరారం సూర్యాపేట తుంగతుర్తి నకిరేకల్లు నియోజకవర్గాలలో మంజూరైన నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.

అవసరమైతే హైకోర్టులు మెట్లు ఎక్కనున్నట్లు తెలిపారు. నిరుపేద దళితులకు ఆశజూపి ఎన్నికల్లో లబ్ధి పొంది నేడు దళితుల పథకాలు అమలు చేయకపోవడం అన్యాయం అన్నారు. దళితులంతా ఏకమై తగిన సమయంలో పాలకులకు బుద్ధి చెబుతారని తెలియాశారు. దళిత బంద్ సాధన కొరకు దఫ దఫాలుగా ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు సాధన కమిటీ నాయకులు అంబేద్కర్ భవన కన్వీనర్ బొర్ర సుధాకర్ దళిత బందు సాధన కమిటీ నాయకులు కందుల లక్ష్మయ్య, అవుట రవీందర్ నాయకులు ఖతర్నాక్, ఆదిమల్ల లింగయ్య, అవుట రవీందర్, పేర్ల అశోక్, పెరిక యాదయ్య, ఈర్ల ప్రసాద్, కందుల రమేష్, కొప్పోలు విమలమ్మ, దర్శనం రాంబాబు, ఆరె కంటి నరసింహ, పేరపాక నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ నియోజకవర్గంలో అందుబాటులో ఉండని హాస్టల్ వార్డెన్‌లు

### ఎంఎస్ఎఫ్ ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్

దేవరకొండ, ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య): దేవరకొండ నియోజకవర్గం లోని దేవరకొండ పట్టణ కేంద్రంలో గల కొన్ని హాస్టల్లో మంగళవారం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ సందర్శించడం జరిగింది,

అనంతరం వారు మాట్లాడుతూ SC, ST, బాయ్స్ హాస్టల్లో కనీసం పరిశుభ్రత అనేది లేకుండా పోయింది, హాస్టల్ రూముల్లో కరెంటు బల్బులు లేకపోవడం చీకట్లో పడుకోవడం, రూమ్‌లో డోర్లు లకు కిటికీలకు , విద్యార్థులు దుప్పట్లు దాపుగా కపుకొని పడుకునే పరిస్థితి ఏర్పడింది, రాత్రి సమయంలో భయాందోళనకు



గురవుతున్న అని, మరుగుదొడ్లలో వాటర్ మరియు కరెంట్ సౌకర్యం లేకపోవడం, కొంతమంది విద్యార్థులు స్కూల్ కాలేజీలకు వెళ్లకుండా బయట చెడు తిరుగుళ్ళు తిరుగుతున్నరు, హాస్టల్ వార్డెన్ చెబుదామంటే వారే చుట్టపు చూపుగా వారానికి రెండు మూడు సార్లు వచ్చి పోతారని, సరైన మెనూ పాటించడం లేదు, స్టడీ అవర్స్ పెట్టడం లేదు అని విద్యార్థులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న హాస్టల్ వార్డెన్లపై ఉన్నతాధికారుల ఫిర్యాదు చేస్తామని ఎం ఎస్ ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం ప్రక్షాళన విద్యార్థులకు అండగా ఉంటాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ దేవరకొండ మండల అధ్యక్షులు రోహిత్, శివకుమార్, రాజేష్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో విద్యుత్ సమస్యలు ఎత్తకుండా అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాం.

### వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈ శాంతి కుమార్ కి వివరించిన నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.





నల్లగొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 18.( వార్త వేదిక సూర్య): వేసవిలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించా మని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారికి తెలిపారు.మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి హైదరాబాద్ నుండి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

విద్యుత్ సరఫరాపై నిర్వహించిన సమీక్ష సందర్భంగా నల్గొండ జిల్లాలో వేసవిలో విద్యుత్తు సమస్యలను అధిగమించి సరఫరాను సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకున్న చర్యలపై జిల్లా కలెక్టర్ సిఎస్‌కు వివరిస్తూ గత సంవత్సరం విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం నాణ్యమైన విద్యుత్ సరఫరాకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. దేవరకొండ ప్రాంతంలో అదనపు ఫీడర్ ఏర్పాటుకు గుర్తించడం జరిగిందని , నల్గొండ జిల్లాలో విద్యుత్ కు ఎలాంటి సమస్య లేదని తెలిపారు. గత రెండు సంవత్సరాల అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని ఎనిమిది శాతం అదనపు లోడ్ కల్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు విద్యుత్ సరఫరా ను పర్యవేక్షించేందుకుగాను వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేశామని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్లు ప్రతిరోజు ఫీడర్ వారిగా

విద్యుత్తుపై సమీక్షించాలని, ఎక్కడైనా విద్యుత్తు ట్రిప్ అయినప్పుడు తిరిగి పునరుద్ధరించేందుకు ఎంత సమయం పడుతుందో విశ్లేషించాలని, తాగునీరు పథకాలకు, ఆస్పత్రులకు విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్తు ఉండేలా చూడాలన్నారు. విద్యుత్ సమస్యలపై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు తక్షణం స్పందించి ప్రజలకు ఎప్పటికప్పుడు విద్యుత్తు సరఫరాపై వివరించాలని తెలిపారు.

రైతు భరోసా సమీక్ష సందర్భంగా వ్యవసాయ యోగ్యం కానీ సబ్ డివిజనల్ సర్వే నంబర్ల డేటాను వారం రోజులలో రైతుభరోసా పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు.

రాష్ట్రంలో అన్ని రిజర్వాయర్లలో సరిపోయినంతగా తాగునీరు, మిషన్ భగీరథ, బోర్లు ,మౌలిక సదుపాయాలకు ఎలాంటి ఇబ్బంది లేదని, అయితే సక్రమ తాగు నీటి సరఫరాకు జిల్లా కలెక్టర్లు ప్రతిరోజు తాగునీటి సరఫరాను సమీక్షించాలని, తాగునీటికి సంబంధించి వ్యతిరేక వార్తలు వస్తే వెంటనే స్పందించాలని, నీటి కొరత ఉన్న గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, మున్సిపల్, గ్రామీణ ప్రాంతాల వారిగా సమీక్ష నిర్వహించాలని, ప్రతిరోజు ప్రతి ఒక్కరికి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి గ్రామానికి సరిపోయినంత మేర తాగునీరు అందేలా చూడాలన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లేని జిల్లాలలో రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని, గ్రామసభలు ,ప్రజాపాలన గ్రామసభల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించాలని, ఎన్నికలు ఉన్న జిల్లాలలో ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత పంపిణీకి చర్యలు చేపట్టాలని చెప్పారు.

జిల్లా కలెక్టర్లు రెసిడెన్షియల్ విద్యాసంస్థలను తరచూ తనిఖీచేయాలని, ప్రతి బుధవారం రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థుల భోజనాన్ని తనిఖీ చేసి భోజనం చేయాలని ,అలాగే అన్ని రెసిడెన్సియల్ హాస్టల్లలో కిచెన్ గార్డెన్లు పెంచేలా ప్రోత్సహించాలని, రక్షిత మంచి నీటిని సరఫరా చేసేలా చూడాలన్నారు.

అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణఅమిత్, వ్యవసాయ, పౌరసరఫరాలు, విద్యుత్,ఇరిగేషన్, మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, దేవరకొండ ,నల్గొండ ఆర్డీవోలు రమణారెడ్డి, వై. అశోక్ రెడ్డి, తదితర శాఖల అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## తమిళనాడులో బుల్లెట్‌పై తిరుగుతున్నాడని దళితుని రెండు చేతులు నరికివేత

### దళిత యువకుని చేతులు నరకడం దుర్మార్గపు చర్య

### నిందితులను కఠినంగా శిక్షించాలి

### 10 కోట్ల పరిహారం అందించాలి

### కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పెరిక విజయ్ కుమార్ డిమాండ్

దేవరకొండ, ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య): పీఏ పల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజునఆయన విలేకరులతో మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రం శివగంగా జిల్లాలో దళిత యువకుడు అయ్య స్వామి బుల్లెట్టు బైకును కొనుగోలు చేసి నడుపుతుంటే జీర్ణించుకోలేని అగ్రవర్ణ ఆదిపత్య యువకులు పాశవికంగా ఆ యువకుని రెండు చేతులు నరకడాన్ని నల్గొండ జిల్లా దేవరకొండ డివిజన్ కెవిపిఎస్ ఖండిస్తుందని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పెరిక విజయ్ కుమార్ అన్నారు భారతదేశానికి స్వతంత్రం వచ్చి ఏడున్నరదశాబ్దాలు దాటిన దళితులను ఇంకా



మనుషులుగా చూడటం లేదని ఈ వివేక్షతలను రూపుమాపాల్సిన పాలకులే పెంచి పోషిస్తున్నారని పెరిక విజయ్ కుమార్ అన్నారు ఈ దేశంలో మోడీ మతోన్మాదాన్ని తీవ్రంగా పెంచి పోషిస్తున్నాడని మోడీ మూడోసారి ప్రధానమంత్రి అయిన తర్వాత దళితులపై దాడులు తీవ్రమయాయని అన్నారు మనుధర్మ శాస్త్రం సూచించిన వర్ణ వ్యవస్థను అమలు చేస్తాడని దొ జ ముత్తు ఉత్తర భారత దేశంలో దళితులపై త్రీవమైన దాడులు జరుగుతున్నాయన్నారు అదే విధమైన పరంపర ను కొనసాగించడానికి దక్షిణ భారతదేశంలో బీజాలు వేస్తుందన్నారు మతపరమైన దాడులపై స్పందించినంత వేగంగా కులోన్మధ దాడులపై ఈ పాలకు లు స్పందించడం లేదన్నారు బుల్లెట్ బైక్ పై తిరిగి అర్హత ఈ దేశంలో దళితులకు లేదా అన్నారు భారత రాజ్యాంగంలో పేర్కొన్న ప్రాథమిక హక్కు లు దళితులకు వర్తించవా అన్నారు దళిత యువకు నీ చేతులు నరికిన ఆధిపత్య వర్ణాల యువకులను ప్రో స్టా కు కోర్టు ఏర్పాటు చేసి 45 రోజుల్లో కఠినమైన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు న్యాయవ్యవస్థ తుది తగినంత శిక్షలు వీధించకపోవడంతోనే దళితులపై ఆధిపత్య కులాలు మరింత పెత్తనం చెలాయిస్తున్నారని వారన్నారు సమత్వాన్ని నెలకొల్పాల్సిన పాలకులు అసమానత్వాలను సృష్టిస్తున్నారని ఆధునిక ప్రజాస్వామ్యం సమాజంలో వివేక్ష త మంచిది కాదన్నారు.






## చౌటుప్పల్‌లో ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం, సన్మానం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య):**
హైదరాబాదు నుంచి పెద్దగట్టు జాతరలో పాల్గొనడం కోసం సూర్యాపేట జిల్లాకు మంగళవారం వెళ్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు చౌటుప్పల్ బస్టాండ్ వద్ద బీఆర్ఎస్, బిఆర్ఎస్వి విద్యార్థి సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు, బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముటుకులోజు రాఘవ తదితర నాయకులు కల్వకుంట్ల కవిత ను పూలే బొకేలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, బీఆర్ఎస్వి నాయకులు కొత్త పర్వతాలు యాదవ్, గుండెబోయిన వెంకటేశం, తొర్పునూరు నరసింహ, మహమ్మద్ ఫరాన్, ఇమిడి ఈశ్వర్, సిల్వేర్ విజయ్ కుమార్, పన్నాల శశిధర్ రెడ్డి, గంగాదేవి శివ, ఊదారి రాకేష్, కోడూరి చరణ్, ఇమ్రాన్, శ్యామల చింటూ తదితర విద్యార్థి , యువజన నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

**- మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ రాజు**

**ట్రినిటీ హైస్కూల్లో స్పోర్ట్స్ మీట్, విజేతలకు బహుమతులు**

**చౌటుప్పల్, ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య):**
విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని మున్సిపల్ ఛాంబర్స్ రాష్ట్ర చైర్మన్, చౌటుప్పల్ మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ట్రినిటీ హైస్కూల్ విద్యార్థులకు మంగళవారం వి వి ఆర్ ఫంక్షన్ హాల్ లో స్పోర్ట్స్ మీట్




2025 ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను చైర్మన్ వెన్ రెడ్డి రాజు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఆటల పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పుడు చదువులోనే కాకుండా ఆటపాటలలో కూడ ముందంజలో ఉండాలని అన్నారు. ఆటలు ఆడితే చక్కని శరీరం, ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కెవిబి కృష్ణారావు, డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల, గాంధీ గ్లోబల్ కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, గాంధీ గ్లోబల్ శాఖ చైర్మన్ వెన్ రెడ్డి సంధ్యారాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపిన తపాలా ఉద్యోగులు

**సంగారెడ్డి,ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య):**
పోస్టల్ జెసిఏ పిలుపు మేరకు దశల వారి పోరాట కార్యక్రమంలో భాగంగా నల్ల బ్యాడ్జిలు ధరించి పోస్ట్ ఆఫీస్ 2023 చట్టాన్ని ఉపసంహారించుకోవాలని, న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు మంగళ వారం నాడు సంగారెడ్డి ప్రధాన కార్యాలయం ముందు తపాలా ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఆల్ ఇండియా పోస్టల్ జె సి ఏ పిలుపుమేరకు సంగారెడ్డి డివిజన్ పరిధిలోని అన్ని పోస్ట్ ఆఫీస్ లలో నల్ల బ్యాడ్జీలు ధరించి పోస్టల్ ఉద్యోగులు విధులు నిర్వహించారు.ఈ సందర్భంగా పోస్టల్ జేసిఏ నాయకులు శ్రీనివాస్ గౌడ్, విజయ్ కుమార్, వనజ, పరమేశ్వర్ , వినోద్ , శ్రీనివాస్



తదితరులు మాట్లాడుతూ పోస్టల్ యాక్ట్ 2023 చట్టం ప్రకారం పోస్టల్ వ్యవసను ప్రైవేటీకరణకు పూనుకున్న వైఖరిని కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, అలాగే ఓల్డ్ పెన్షన్ పునరుద్ధరించాలని, ఆర్ఎంఎస్ వ్యవస్థను మరియు ఎంఎంఎస్ వ్యవస్థను కనుమరుగు చేయడానికి ప్రయత్నిస్తున్న వైఖరిని విరమించుకోవాలని ఈ సందర్భంగా వారు మూకుమ్మడిగా డిమాండ్ చేశారు.సంగారెడ్డి హెడ్ పోస్ట్ ఆఫీస్ లో నల్ల బ్యాడ్జీలతో విధులు నిర్వహిస్తూ తపాలా ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు.మూడు రోజులపాటు నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసన కార్యక్రమం ఉంటుందని విధుల్లో పాల్గొంటూనే తమ నిరసనను వ్యక్తం చేస్తున్నట్టు జే సి ఏ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ పి ఈ, ఎఫ్ ఎన్ పి ఓ , బి పి ఈ ఏ , జీ డి ఎస్ యూనియన్ లకు చెందిన జే సి ఏ నాయకులు పోస్టల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సాగునీటి జలాల సాధన కోసం ఊరురా రైతుల సభలు

**చౌటుప్పల్, ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండలాల పరిధిలో సాగునీటిజలాల సాధనే ధ్యేయంగా శ్రీ ఆంధోల్ మైసమ్మ జల సాదన సమితి ఆధ్వర్యంలో ఊరూరా రైతుల సభలను నిర్వహించి సాగునీటి జలాల సాధన కోసం సమాయత్తం చేస్తున్నారు. సాగునీటి అవసరాలను, సాగునీటి వసతులను సభలలో రైతులకు వివరించి కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. సాగునీటి సాధన కోసం రైతులను చైతన్య వంతులను చేయడంలో భాగంగా మంగళవారం చౌటుప్పల్ డివిజన్‌లోని తంగడపల్లి, చింతల గూడెం, దామెర, గుడిమల్కాపురం గ్రామాల రైతులతో దామెర గ్రామం వద్ద గల బాలాజీ ఫంక్షన్ హాల్ లో రైతు బోయిని ముత్యాలు యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. వర్షాలు లేక భూమిలో నీటిమట్టం తగ్గిపోయి బోర్లలో నీరు ఎండిపోయి వేసిన వరి పైర్లు ఎండిపోతున్నాయని, కొత్తగా బోర్లు వేసిన నీరు రావడంలేదని, వేసిన పైర్లను పశువులకు, గొర్రెలకు మేపాల్సిన దుస్థితి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెం నుండి భూదాన్ పోచంపల్లికి వెళ్లే దారి ప్రక్కన గల చిన్నమూసీలో, పిల్లాయపల్లి కాలువద్వారా కలుస్తున్న మూసీ జలాలను లిఫ్ట్ ద్వార దండు మల్కాపురం చెరువులోనికి మల్లించినట్లైతే దిగువన గల దేవలమ్మనాగారం, తంగడపల్లి, కైతాపురం, లక్కారం, గుడి మల్కాపురం చెరువులలోనికి సమృద్ధిగా నీరు వచ్చి చేరుతుందని, తద్వార భూగర్భ జల మట్టం



పెరిగి ఈ ప్రాంతంలోని సుమారు యాభైవేల ఎకరాలకు పైగా భూములు సస్యస్యామలంగా మారుతాయని, అందుకే మన ప్రక్కనుంచే పారుతున్న మూసీజలాలను మనచెరువులు, కుంటలలోనికి మల్లించుకోవడం కోసం శాంతియుతంగా గౌరవ శాసన సభ్యుల దృష్టికి తీసుకవెల్లి మన సాగునీటిజలాల సమస్యను స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెల్లి పరిష్కరించాల్సిందిగా కోరుదామన్నారు, సమస్యను పరిష్కరించి మూసీ జలాలను మనప్రాంతానికి తరలించేదాక మనమంతా ఐక్యతతో ఉండి ఈ పోరాటం కొనసాగించాలని రైతులు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో శ్రీ ఆందోళన మైసమ్మ జలసాధన సమితి సభ్యులు కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, కొంతం అనంత రెడ్డి, మాజీ సర్పంచ్ గోపి సుధాకర్, మెట్టు సుదర్శన్ రెడ్డి, మరగోని అశోక్ గౌడ్, రైతు ప్రతినిధులు మన్నె నరసింహారెడ్డి, మల్లేపల్లి ప్రముఖ రెడ్డి, మన్నె చిత్ర సేనా రెడ్డి, దోనూరు జైపాల్ రెడ్డి, చీకూరి ఈద్దయ్య ,గట్టు వెంకటేష్, గుండేబోయిన సత్యనారాయణ, జాల నరసింహ, నారెడ్డి అంజిరెడ్డి, మదిరెడ్డి గోవర్దన్ రెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

# నాపై సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవం

- **సోషల్ మీడియా కథనాలపై ఎల్బీనగర్ డిసిపికి ఫిర్యాదు**
- **సోషల్ మీడియా కథనాలను తీవ్రంగా ఖండించిన సతీష్ రెడ్డి**

**చౌటుప్పల్, ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య):**
సోషల్ మీడియాలో నాపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, అది కొందరి మెప్పు కోసం కావాలని చేసిన ఆరోపణలు తప్ప అందులో ఏమాత్రం నిజం లేదని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పర్సనల్ అసిస్టెంట్ దేవిరెడ్డి సతీష్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. తనపై తప్పుడు ప్రసారాలు, ప్రచారం చేస్తున్న దానిపై మంగళవారం దేవిరెడ్డి సతీష్ రెడ్డి హైదరాబాద్ ఎల్బీనగర్ డీసీపీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దేవిరెడ్డి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఈ తప్పుడు ప్రసారాలు, ప్రచారాలపై కోర్టులో పరువు నష్టం దావా వేస్తానని తెలిపారు. తప్పుడు ప్రసారాలు, ఆరోపణలు చేసే ముందు నన్ను సంప్రదించి ఉంటే వాస్తవాలను చెప్పేవాడినని, ఉరిశిక్ష వేసే వారికి కూడా చివరి కోరికను అడుగుతారన్నారు. 40 కోట్లు అప్పుచేసి పారిపోయినట్లు గా తప్పుడు ప్రచారం చేశారని,




నేను ఎక్కడికి వెళ్ళలేదని, వెళ్లాల్సిన అవసరం నాకు లేదని, నేను హైదరాబాదులోనే ఉన్నానన్నారు. పబ్లిక్ లైఫ్‌లో ఉన్నప్పుడు ఎంత సెన్సిటివ్‌గా ఉంటామో, అంత ట్రాన్స్పరెన్స్‌గా ఉండాలి, రాజకీయాలలోనే ఉన్నత విలువలు కలిగిన నాయకుడిగా పేరున్న రాజగోపాల్ రెడ్డి దగ్గర గత 16 సంవత్సరాలుగా ఎంతో నమ్మకంగా పనిచేస్తున్న నేను దేవుడిలాంటి రాజగోపాల్ రెడ్డికి గాని, నా కుటుంబానికి గానీ మచ్చ తెచ్చే ఏపని ఇప్పటివరకు చెయ్యలేదు, ఇకముందు కూడా చేయనన్నారు. కొన్ని సోషల్ మీడియా వేదికలు బాధ్యతా రాహిత్యంగా ప్రచారం చేసిన వార్తల వల్ల నేను, నా కుటుంబ సభ్యులు, నా శ్రేయోభిలాషులు, పడిన మనోవేదన వివరించలేనని, బ్రతికున్నప్పుడే మనిషిని చంపి నట్లుగా ఉందన్నారు. సోషల్ మీడియా వేదికలు ముందు నిజాలు తెలుసుకుని వార్తలు రాయాలని, దీనికి రాజకీయరంగు పులమకుండా మానవత్వంతో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు రాసే వారు విలువలతో కూడిన రాజకీయం చేస్తున్న గొప్ప మనిషి రాజగోపాల్ రెడ్డి కి ఆపాదించడం ఎంతో బాధ కలిగించిందని, నిస్వార్ధపరుడైన రాజగోపాల్ రెడ్డి తన కుటుంబ సభ్యులు తప్పు చేసినా క్షమించని మనస్తత్వం కలిగిన గొప్ప నాయకుడని, ఆయన ఇమేజ్ ను దెబ్బతీసే విధంగా తప్పుడు వార్తలు రాయడం సబబు కాదన్నారు. నాపై తప్పుడు వార్తలు రాసి నాపరువుకు భంగం కలిగించేలా వ్యవహరించిన సోషల్ మీడియా వేదికలు తెలంగాణ ఆవాజ్, తెలంగాణ స్క్రైబ్ తదితరవాటిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు పిర్యాదు చేయడం జరిగిందని, కోర్టులో పరువు నష్టం దావా వేయడం జరుగుతుందని సతీష్ రెడ్డి తెలిపారు.

# కేంద్ర బడ్జెట్‌లో యాదాద్రి భువనగిరి జిల్లాకు కేటాయించింది శూన్యం : వామపక్షాల నాయకులు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ఫిబ్రవరి 18 (వార్త వేదిక సూర్య):**
దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అనే నినాదంతో గురజాడ స్ఫూర్తితో ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర వార్షిక బడ్జెట్ పేదలు యువత రైతులు మహిళలకు కార్మికులకు ప్రాధాన్యతిస్తున్నామని మాటలు చెప్పి కేటాయింపుల్లో మాత్రం భారీ కోతలు విధించారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్, సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బేజాడి కుమార్ అన్నారు. మంగళవారం కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ భువనగిరి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎనిమిదవ సారి ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదల బడ్జెట్ కాకుండా పెద్దల బడ్జెట్ గా బడా కార్పొరేట్ శక్తులకు మేలు చేసేదిగా ఉందని వారు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో 47 వేల కోట్ల విలువ చేసే వాటాలను ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు విక్రయించాలని కేంద్రం నిర్ణయించడం దారుణమని అదే విధంగా భీమా రంగంలో 100% ఎఫ్ డి ఐ లను అనుమతిస్తూ దేశీయ బీమా సంస్థలను ప్రమాదంలో పడేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 0% పేదరికం లక్ష్యం అంటూనే ఆ వర్గాల ఉన్నతి కోసం తీసుకున్న చర్యలను మాత్రం ఎక్కడ కూడా వెల్లడించలేదని వారు అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలకు




ఒకరకంగా మిగతా రాష్ట్రాలకు ఒకరకంగా బడ్జెట్ కేటాయింపు జరిగిందని కేంద్ర బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి ఒరిగింది ఏమీ లేదని వారు అన్నారు. ప్రధానంగా మూసి ప్రక్షాళన కోసం, యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధి కోసం బడ్జెట్లో కేటాయింపులు లేవని వారు అన్నారు. జిల్లాలో వైద్య సదుపాయం అందించే ఎయిమ్స్ మాటే లేదని, రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వుసిలేకుండా ఉందని, దళితులు గిరిజనులకు బడ్జెట్ వాటాలో పెంచవలసింది పోయి తగ్గించడం ఏమిటని వారు ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్ పేదలకు చేసింది ఏమీ లేదని ముఖ్యంగా యాదాద్రి భువనగిరి జిల్లాకు కేటాయించింది శూన్యం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీరితోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, బూరుగు కృష్ణారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, కొల్లూరి రాజయ్య,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిరిపంగి స్వామి, మాయ కృష్ణ, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, బోలగాని జయరాములు, దయ్యాల నరసింహ.గడ్డం వెంకటేష్, నాయకులు మేక అశోక్ రెడ్డి, మంగ నరసింహులు, పల్లెర్ల అంజయ్య, సిపిఐ నాయకులు కళ్లెం కృష్ణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు సహదేవ్, రాజయ్య, కొమురయ్య ప్రజా సంఘాల నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, గంటేపాక శివ, చింతల శివ, కొండమడుగు నాగమణి, మాటూరి కవిత, సబిత,కొండ అశోక్, బందేల ఎల్లయ్య,వనం రాజు, వల్లబుదాసు రాంబాబు, శ్రీకృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం జిల్లా స్థాయి క్యాడర్ క్లాసులను జయప్రదం చేయండి

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో,ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య):**
మార్చి 1, 2 తేదీల్లో భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లాస్థాయి క్యాడర్ క్లాసులను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు నిచ్చినారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో పిల్లాయిపల్లి గ్రామ శాఖ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అమలు మాత్రం చేయడం లేదని అన్నారు. ప్రధానంగా రైతాంగానికి రుణమాఫీ ప్రకటించి ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇంకా 40 శాతం మంది రైతాంగానికి రుణమాఫీ కాలేదని అన్నారు. రైతు భరోసా కూడా నేటికి అందరికీ




అందలేదని రైతు భరోసా విషయంలో ఇంకా ఒక స్పష్టమైన వైఖరి కూడా ప్రభుత్వం దగ్గర లేదని అన్నారు. మరోపక్క గౌరెల్లి నుండి భద్రాచలం వరకు నిర్మాణం చేస్తున్న రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ రేటు ఇచ్చే విషయంలో ప్రభుత్వం తమ అభిప్రాయం తెలియజేయాలని అన్నారు.

మార్చి ఒకటి, రెండు తేదీలలో పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లాస్థాయి క్యాడర్ క్లాసులను సిపిఎం ఆల్ ఇండియా కమిటీ సభ్యులు బి. వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. వీరయ్య గారలు బోధిస్తారని ఈ క్లాసులో సందర్భంగా మార్చి ఒకటో తేదీన సాయంత్రం పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారు పాల్గొంటున్నారని ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని, క్లాసులకు తగిన సహకారం అందించాలని నర్సింహ కోరారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, మండల కార్యదర్శివర్గ సభ్యురాలు అందెల జ్యోతి, గ్రామ సభ్యులు పగిళ్ల లావణ్య, పగిళ్ల గంగారెడ్డి, పగిళ్ల మల్లారెడ్డి, అశోక్, బాతుక బిక్షపతి, కాగు నర్సింహ, కంజర్ల అశోక్ పాల్గొన్నారు.

# టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

**మహబూబాబాద్, ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య):**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థులు, ఉదయం వాకర్స్ ఆధ్వర్యంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లాఅధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ జన్మదిన వేడుకలను తిరమల నర్సరీ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మా అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపెల్లి ఉపేంద్రం, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు దళితరత్న కామ సంజీవరావు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి, ఉషోదయవాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాలబిందేల మల్లయ్య, ఏబిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్, ఎస్సీ,ఎస్టీ,బిసి సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నాల యుగేందర్, కల్లుగీత కార్మికసంఘం మండలఅధ్యక్షులు మంద విక్రమ్ గౌడ్, జాతీయ బిసిసంక్షేమ సంఘం జిల్లాఅధ్యక్షులు బండారు వెంకటరమణ, టిఆర్ఎస్ కురవి మండలఅధ్యక్షులు తోట లాలయ్య, జనం సాక్షి రిపోర్టర్ మధు, టీచర్ వీరాస్వామి, ఎల్ఐసి రాజేందర్, డిగ్రీ పూర్వ విద్యార్థులు లెనిన్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత కేసు నమోదు

**- కొండమల్లేపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి**

దేవరకొండ ఫిబ్రవరి 18 న్యూస్ (వార్త వేదిక సూర్య): కొండమల్లేపల్లి మండల పరిధిలో తేదీ 18 .2.2025 ఉదయం 5గంటల సమయంలో సమాచారం తెలుసుకున్న పోలీస్ శాఖ చెన్నారం గ్రామం కొండమల్లేపల్లి మండలం వద్ద నుండి ఏలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకలోడుతో ట్రాక్టర్లు వస్తున్నాయన్న సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో అక్కడికి వెళ్లి రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని విచారించగా డ్రైవర్ల పేర్లు ముంతా నగేష్ మరియు ఆగులో తిరుపతయ్య అని తెలిసినదీ ముదిగొండ వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్నారని టాక్టర్లను పట్టుబడి చేసి అట్టి రెండు ట్రాక్టర్లతో ఇసుక లోడుతో సహా పోలీస్ స్టేషన్ తీసుకొని వచ్చి కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు మరియు



ఎలాంటి అనుమతి లేకుండా ఎవ్వరూ అయిన అక్రమంగా ఇసుక రవాణా చేసినచో వారిపైన చట్టపైన చర్యలు తీసుకొనబడును అని కొండమల్లేపల్లి ఎస్సై ముత్యాల రామ్మూర్తి హెచ్చరించినైనది

## కలెక్టర్ ఇలా త్రిపాఠి గారిని మర్యాద పూర్వకంగా కలిసిన కొండమల్లెపల్లి మాజీ ఎంపీపీ రేఖా శ్రీధర్ రెడ్డి

దేవరకొండ ఫిబ్రవరి 18 న్యూస్ (వార్త వేదిక సూర్య): నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గారిని కలెక్టర్ కార్యలయంలో కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి మండలంలో



పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అందజేసిన స్టడి మెటీరియల్స్ చూపించారు. విద్యార్థుల కోసం రేఖా శ్రీధర్ రెడ్డి గారు చేస్తున్న కార్యక్రమాల గురించి తెలుసుకొని కలెక్టర్ గారు ప్రశంసించారు. అలాగే పలు అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ గారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి ఉన్నారు.

## ఘనంగా మేరమా యాడి పూజా కార్యక్రమం

దేవరకొండ ఫిబ్రవరి 18(వార్తా వేదిక సూర్య): కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని మల్లెల గట్టుపై ఉన్న బంజారా భవన్ దగ్గర ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల అధ్యక్షుడు లాలూ నాయక్



మండల ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్ ఆధ్వర్యంలో దండి మేరమ్మ యాడి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు, 26 గ్రామపంచాయతీల బంజారా పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొని ఈ పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.






## వేసవిలో మంచి నీటి ఎద్దడి లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి..

**నల్లగొండ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో సమీక్ష.**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.**

నల్లగొండ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య): వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

మంగళవారం ఆమె నల్గొండ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో నల్గొండ మున్సిపాలిటీ పరిధిలో తాగునీరు, విద్యుత్ , పారిశుద్ధ్యం, తాగునీటి ట్యాంకుల నిర్మాణ పనులు, ఇతర అభివృద్ధి పనులు, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.వేసవికాలం ప్రారంభమైనందున ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని వార్డ్ అధికారులను ఆదేశించారు. అవసరమైతే వాటర్ ట్యాంకుల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని చెప్పారు.

గత ఏడాది మంచినీటి డిమాండ్ ఆధారంగా ఈ సంవత్సరం సైతం తాగునీటిని సరఫరా చేయాలని సూచించారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, మంచినీటి ట్యాంకులన్నింటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, తాగునీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేయాలని తెలిపారు. నల్గొండ మున్సిపల్ శివారు కాలనీలలో సైతం తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా విద్యుత్ సరఫరా అంతరాయం వల్ల తాగునీటికి ఇబ్బంది ఏర్పడితే వెంటనే వాటిని అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

వేసవిలో విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలని కోరారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా కు ఎక్కడైన విద్యుత్ సమస్య ఉంటే తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే వార్డ్ ఆఫీసర్లు లేదా సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్లు వెంటనే మున్సిపల్ కమిషనర్ కు సమాచారం అందించాలని అన్నారు. వీధి దీపాల ద్వారా విద్యుత్ ఆదా చేసేందుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన సమయంలో మాత్రమే వీధి దీపాలు వినియోగించాలని, సాధ్యమైనంతవరకు తక్కువ విద్యుత్తును వినియోగించాలని చెప్పారు.

వనమహోత్సవం కింద నాటిన మొక్కలు వేసవిలో ఎండల కారణంగా చనిపోయెందుకు ఆస్కారం ఉందని, అలా కాకుండా ఎప్పటికప్పుడు ట్యాంకర్ల ద్వారా చెట్లకు నీరు పోయాలని అన్నారు. మంచినీటి సరఫరా, విద్యుత్ సరఫరా పారిశుధ్యం తదితర విషయాలలో వార్డు అధికారులు అందుబాటులో ఉంటూ పర్యవేక్షించాలని చెప్పారు. ఎక్కడైనా విద్యుత్ సరఫరాకు సమస్య ఉన్నట్లయితే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఇటీవల వీఆర్వోల నుండి వార్డ్ ఆఫీసర్లు గా నియమించిన సిబ్బంది వారి పని విధానాన్ని తెలుసుకోవాలని కోరారు. నల్గొండ మున్సిపల్ పరిధిలో చేపట్టిన తాగునీటి ట్యాంకుల నిర్మాణ పురోగతిని ఆమె సమీక్షిస్తూ సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో శానిటేషన్ ,తడి చెత్త ,పొడి చెత్త,చెత్త సేకరణ, వర్మి కంపోస్ట్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్,ఈ ఈ రాములు, ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ,విద్యుత్, మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

అనంతరం జిల్లా కలెక్టర్ కోమటి రెడ్డి ప్రతీక రెడ్డి జూనియర్ కళాశాల వెనక వైపున ఉన్న అక్క చెలిమ గుట్ట వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంకు పనులను, మర్రిగూడ బై పాస్ లో ఎం ఎన్ ఆర్ గార్డెన్ శనేశ్వర గుట్ట వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంకు పనులను,మునుగోడు రోడ్డులో స్వర్గపురి హిందూపూర్ వైకుంఠ దామాన్ని పరిశీలించారు.

## ఛాయా సోమేశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఫిబ్రవరి 18. (వార్త వేదిక సూర్య): మహాశివరాత్రి సందర్భంగా నల్గొండ జిల్లా, పానగల్ సమీపంలో ఉన్న ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 25 నుండి 27 వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల విషయమై మంగళవారం ఆమె ఛాయా సోమేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు.

బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఈ నెల 26 న శివరాత్రి సందర్భంగా భక్తులకు ఇబ్బంది కలగకుండా తాగునీరు, అంబులెన్స్, భారికేడింగ్, వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, అంబులెన్స్ ఏర్పాటు చేయాలని, నలుగురు డాక్టర్లను అంబులెన్స్ తో సహా సిద్ధంగా ఉంచాలని, తగినంత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా మహిళ కానిస్టేబుళ్లను ఎక్కువగా నియమించాలని, ప్రధాన రహదారి నుండి దేవాలయం వరకు పూర్తిస్థాయిలో లైటింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. విద్యుత్ అధికారులు విరిగిపోయిన,వంగిపోయిన విద్యుత్ స్తంభాలను సరిచేసి విద్యుత్తు వల్ల ప్రమాదం జరగకుండా ఆడిట్ నిర్వహించాలని చెప్పారు. కోనేటితోపాటు, దేవాలయానికి వచ్చే రహదారికి ఇరువైపులా భారీ కేడింగ్ చేయించాలన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ పక్కనే ఉన్న తాగునీటి శుద్ధి కేంద్రాన్ని తనిఖీ చేసి నల్గొండ పట్టణానికి సరఫరా చేస్తున్న తాగునీటి వివరాలు,



నీటి శుద్ధి వివరాలను మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వంశీకృష్ణ ద్వారా అడిగి తెలుసుకున్నారు.

ఆ తర్వాత డంపింగ్ యార్డ్ పక్కన ఉన్న జంతు జనన కేంద్రాన్ని సందర్శించి స్టీరిలైజేషన్ తదితర వివరాలను కనుక్కున్నారు.

నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, డిఎస్పి శివరామిరెడ్డి, సీఐ రాఘవేంద్రరావు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, ఆహార భద్రత అధికారి స్వాతి, తహసిల్దార్ శ్రీనివాస్, ఛాయా



సోమేశ్వర దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బాలకృష్ణ ,తదితరులు ఉన్నారు.

## టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన మాల సంఘాల జేఏసీ నాయకులు

**జేఏసీ చైర్మన్ జి.చెన్నయ్య నాయకత్వంలో కలిసిన ప్రతినిధి బృందం**

**రాష్ట్ర ప్రభుత్వం చేసిన వర్గీకరణ ద్వారా మాలలకు తీవ్ర అన్యాయం.. ఈ వర్గీకరణను అంగీకరించబోమని స్పష్టీకరణ**

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య): 2011 జనాభా లెక్కలు ఉపకులాల వారీగా జరుగలేదని, తప్పుడు లెక్కలతో ఉత్తమ్ కుమార్ రెడ్డి కమిటీ మాలలను అణిచివేసే ప్రయత్నం చేస్తుందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి న 2014 నుండి 2024 వరకు ఎస్సీలలో విద్య, ఉద్యోగాలు, ఎస్సీ కార్పొరేషన్ ఋణాలు, దళిత బంధు, భూమి, సబ్సిడీలు, రాజకీయ పదవుల లో ఎవరు ఎక్కువ లబ్ధి పొందింది లెక్కలు తీస్తే తెలుస్తుందని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మాలల కన్నా మాదిగ లే ఎక్కువ అభివృద్ధి చెందిన మాట కాదనలేని నిజం అని అన్నారు. ఉమ్మడి రిజర్వేషన్లను అలాగే ఉంచి, రిజర్వేషన్ శాతాన్ని పెంచి పెంచిన శాతాన్ని వెనుకబాటుకు గురైన వారికి కేటాయించాలని వినతి పత్రం అందజేశారు.

మీరు వర్గీకరణను మొండి గా చేయదలిస్తే గ్రూప్ 1లో అత్యంత వెనుకబడిన కులాలకు 3% రిజర్వేషన్ ను గ్రూప్ 2 లో కొంత



మెరుగైన స్థితి లో ఉన్న మాలలను ఉంచి 6% రిజర్వేషన్ ను, గ్రూప్ 3 లో మరింత మెరుగైన స్థితి లో ఉన్న మాదిగలను ఉంచి 6% రిజర్వేషన్ ను కేటాయించాలని కోరారు. కులాల వారిగా వర్గీకరణ చేయాలని సుప్రీం కోర్టు ఎక్కడ చెప్పలేదని తెలియజేశారు. ప్రస్తుత జనాభా లెక్కలు తీసుకోవడం తో పాటుగా, కచ్చితమైన ఏంపరికల్ డేటాను తీసుకొని ఇప్పటి వరకు ఎలాంటి లబ్ధి పొందని కుటుంబాలకు లబ్ధి జరిగే విధంగా వర్గీకరించాలని సూచించిందనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో కో చైర్మన్ లు బూర్గుల వెంకటేశ్వర్లు, కరణం కిషన్ గోపోజు రమేష్, చెరుకు రాంచందర్, బేర బాల కిషన్, నాను ,ఏ వి ఎం వెంకటేష్,ఆవుల సుదీర్, జంగా శ్రీనివాస్, దాసరివిశాల్,సత్యనారాయణ, చేతన్, ఉమాకాంత్, మోహన్, ఆకాశ్ తదితరులు పాల్గొన్నారు.









## కన్నుల పండుగగా జరిగిన చంద్రపట్నం కార్యక్రమం

**కోరిన కోరికలు తీర్చే శ్రీ లింగమంతుల స్వామి జాతరకి పోటెత్తిన భక్తులు.**

నల్లగొండ ముద్ర ప్రతినిధి, ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య): శ్రీ శ్రీ శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతరలో భాగంగా మూడవ రోజైన మంగళవారం చంద్రపట్నం కార్యక్రమం కన్నుల పండుగగా కొనసాగింది.పసుపు కుంకుమలతో అలంకరించి పంచవర్ణములతో వేసిన చంద్రపట్నం పై దక్షిణం దిక్కున లింగమంతుల స్వామి వారిని, ఉత్తరం దిక్కున మాణిక్యమ్మ దేవి ని కూర్చోబెట్టి కళ్యాణం జరిగే కార్యక్రమంలో భాగంగా యాదవ పూజర్లు శ్రీ లింగమంతుల స్వామి కళ్యాణం కథ ను, శ్రీ కృష్ణుడి చరిత్ర పై పాటలు పాడుకుంటూ ఎంతో వైభవంగా జరిగిన కార్యక్రమాన్ని భక్తులు ఎంతో ఆసక్తిగా తిలకించారు.

ఈ సందర్భంగా యాదవ పూజార్లతో కలిసి దేవాలయ కమిటీ చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్ మాట్లాడుతూ చంద్రుడు ఆకాశం లో నిండుగా ప్రకాశించే పౌర్ణమి రోజు అంటే శ్రీ లింగమంతుల స్వామి వారికి ఇష్టమైన రోజు కాబట్టి ప్రతి పౌర్ణమి కి భక్తులు ఇక్కడికి వచ్చి స్నానం చేసి తడిబట్టలతో దర్శనం చేసుకొని నిద్రిస్తే కోరిన కోరికలు తీరుస్తాడని భక్తుల నమ్మకం.చాలా సంవత్సరాలనుండి ప్రతి రెండేళ్లకి ఒక్కసారి మాఘశుద్ధ పౌర్ణమి రోజు నుండి ఐదు రోజులు జరిగే జాతరకు తెలుగు రాష్ట్రాలే కాకుండా చుట్టుపక్కల ఐదారు రాష్ట్రాల నుండి కుల మతాలకి అతీతంగా వచ్చి స్వామి వారి దర్శించుకొంటారని అదే ఆనవాయితీ ప్రకారం కోరిన కోరికలు తీర్చే శ్రీ లింగమంతుల స్వామి వారి జాతర పిబ్రవరి 16 నుండి 20 వరకు ఐదు రోజులు పాటు అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు.

ఇప్పటికే స్వామి వారిని దాదాపు లక్షలాది మంది దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం గుట్ట చుట్టూ పరిసర ప్రాంతాలలో నిరంతరం పారిశుధ్య కార్మికులు శుభ్రం చేస్తున్నారని,త్రాగు నీటి వసతి , భక్తుల కొరకు చలవ పందిర్లు ఏర్పాటు చేశామని తెలిపారు.

పోలీస్ శాఖ వారు వాహనాలను దారి మళ్ళించి ట్రాఫిక్ ని నియంత్రిస్తున్నారని, లక్షలాది మంది భక్తులు వచ్చిన అందరికి స్వామి వారి దర్శనం జరిగేలా క్యూ లైన్ ఏర్పాటు చేశామని తెలిపారు.ఆర్ టి సి జాతర కొరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సులను భక్తులు అధికంగా వినియోగించుకొంటున్నారని, భక్తులకి ఎలాంటి అసౌకర్యం కల్గించకుండా జిల్లా అధికార యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెంతేబోయిన, తండు వంశీయులు, భైరాని తేరాచీరల యాదవ పూజార్లు, దేవాలయ పాలకవర్గం, తదితరులు, పాల్గొన్నారు.






## బిజెపి ఎమ్మెల్సీల గెలుపుతోనే గ్రాడ్యుయేట్, టీచర్ సమస్యల పరిష్కారం

**- బిజెపి మండల అధ్యక్షుడు కోణం విఠల్..**

పెద్ద శంకరంపేట, ఫిబ్రవరి 18,(వార్త వేదిక సూర్య): ఈనెల 27 తేదీన జరుగనున్న గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్కా కొమరయ్యలను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి పెద్ద శంకరంపేట మండల అధ్యక్షుడు కోణం విట్టల్ పట్టభద్రుల ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.. మంగళవారంపెద్ద శంకరంపేట మండల కేంద్రంలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఓటర్ల ఇంటింటికి వెళ్లి కరపత్రాలు ఇస్తూ ప్రచారం నిర్వహించారు.. . ఈ సందర్భంగా కోణం విఠల్ మాట్లాడుతూ డిగ్రీలు పూర్తిచేసుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న గ్రాడ్యుయేట్స్ సమస్యల పరిష్కారం కావాలంటే అంజిరెడ్డిని గెలిపించుకోవాలని కోరారు.. ఉపాధ్యాయుల సమస్యల్లో ఉన్నారని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్యను గెలిపిస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు.. దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపరచ డానికి బిజెపిని గెలిపించాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు బొగడాల కృష్ణ. మాజీ సర్పంచ్ సూర్యప్రకాష్ .. బిజెపి నాయకులు రాజమళ్ళ సాయిలు . సాయి భూషణం భూమేశ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు..

## పారిశుధ్య పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలి

**- రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్**

గండిపేట్(వార్త వేదిక సూర్య): పారిశుధ్య పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా సక్రమంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని రాజేంద్రనగర్ సర్కిల్ ఉపకమీషనర్ రవికుమార్ సూచించారు. మంగళవారం సర్కిల్ కార్యాలయంలో ఏఎంవోహెచ్, ఎస్ఎస్‌లు, ఎస్ఎఫ్ఏలు, రామ్‌కీ టీమ్‌తో కలిసి సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు



చేశారు. ఓపెన్ పాయింట్లను వందశాతం ఎలిమినేట్ చేయాలన్నారు. ప్రజలు పాయింట్లల్లో చెత్త వేయకుండా వారికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి రోజు ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరణ కార్మికులకు చెత్తను అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ పరిసరాల పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రయాగ్రాజ్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్(వార్త వేదిక సూర్య): ఉత్తరప్రదేశ్‌లోని పరమ పవిత్రమైన గంగా, యమునా, సరస్వతీ నదుల సంగమం ప్రయాగ్రాజ్ మహా కుంభమేళా త్రివేణి సంగమంలో స్నానాలు ఆచరించడం పూర్వజన్మ సుకృతం అని నార్సింగి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. మంగళవారం కుటుంబ సమేతంగా ప్రయాగ్రాజ్ మహాకుంభమేళాలో స్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రోడ్డు మధ్యలో చెట్టును వదిలి సీసీ రోడ్డు పనులు చేపడుతున్నారు

**రానున్న రోజుల్లో ప్రమాదాలకు నిలయంగా మారనుంది**

**అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న చెట్టును తొలగించి రోడ్డు వేయాలి**

**ఓంనగర్ కాలనీ ప్రెసిడెంట్ ఎం.నవీన్‌కుమార్‌ముదిరాజ్**

గండిపేట్(వార్త వేదిక సూర్య): రోడ్డు మధ్యలో ఉన్న చెట్లును తొలగించకుండానే సీసీ రోడ్డు పనులు చేస్తుండడంతో రానున్న రోజుల్లో ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ ఓంనగర్ కాలనీ ప్రెసిడెంట్ ఎం.నవీన్‌కుమార్‌ముదిరాజ్ అన్నారు. ఓంనగర్ కాలనీలో హెచ్ఎండిఏ అధికారులు నూతనంగా సీసీ రోడ్డు వర్క పనులు చేస్తున్నారు. యశోధ ఫంక్షన్ హాల్ వద్ద తాటి చెట్టు రోడ్డు మధ్యలో ఇబ్బందికరంగా ప్రమాదకరంగా ఉందన్నారు. మున్సిపల్ అధికారులు తీస్తారా లేదా, హెచ్ఎండిఏ అధికారులు తీస్తారో ఈ చెట్టును అర్థం కావడం లేదని వెల్లడిస్తున్నారు. ఈ చెట్టు ఉండడం వల్ల చాలా ప్రమాదకరంగా ఉంటుందని యాక్సిడెంట్లు అవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. మున్సిపల్ కమీషనర్, ఇంజనీరింగ్ అధికారులు, హెచ్ఎండిఏ డిఈ, ఏఈలు కాంట్రాక్టర్‌కు తెలిపి ఈ చెట్టును తొలగించాలని కోరుతున్నారు. చెట్టుని తొలగించి రోడ్డు వేస్తే అందరికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# గ్జితివీవ్స్‌లో పట్టు చీర కలెక్షన్స్‌ను ఆవిష్కరించిన ప్రియాంక అరుల్ మోహన్

హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): జూబ్లీహిల్స్ రోడ్ నెం. 45లో గల గ్జితివీవ్స్ వారు తమ గ్రాండ్ పట్టు చీర కలెక్షన్‌ని హీరోయిన్ ప్రియాంక అరుల్ మోహన్‌తో పాటు గ్జితి మేనేజింగ్ డైరెక్టర్లు సౌజన్య, బాబీ తిక్క, టి. శ్రీనివాస్ కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రియాంక అరుల్ మోహన్ మాట్లాడుతూ.. "చీరలు భారతీయ సంస్కృతిలో అంతర్భాగంగా ఉన్నాయి, సంప్రదాయం, గాంభీర్యాన్ని సూచిస్తాయి. ఈ కలెక్షన్స్ చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుంది. చీరలపై వీరికున్న ఫాషన్ వెల కట్ట లేనిది. గ్జితివీవ్స్ లో ఉన్నంత సేపు చీరల ప్రపంచంలో ఉన్నట్లుంది. ఆర్ట్, డిజైన్స్ చాలా బాగున్నాయి. సంక్లిష్టమైన డిజైన్‌లు, చీర ప్రియుల విభిన్న అభిరుచులకు అనుగుణంగా అగ్రశ్రేణి చీరలను అందిస్తాయి. గ్జితి వీవ్స్ అనేది డిజైనర్ చీరలకు ఉత్తమమైన ఎంపిక. మీ ఈవెంట్ ని గ్జితివీవ్స్ స్పెషల్ గా మార్చుతుందని అన్నారు.

అనంతరం గ్జితి మేనేజింగ్ డైరెక్టర్లు సౌజన్య మాట్లాడుతూ.. "గ్జితి వీవ్స్ 2 సంవత్సరాల క్రితం స్థాపించబడింది. ఈ బ్రాండ్ నేటికీ పోషణలో ఉంది. ఇది భారతీయ నేత జానపద కథలు, వారి దేశీయ హస్తకళ, సంస్కృతి, సాంప్రదాయ డిజైన్‌ల నుంచి ప్రేరణ పొందింది. మేము దాని సంక్లిష్టమైన డిజైన్‌ల కోసం బలమైన ఖ్యాతిని సంపాదించాము. మీరు వివాహానికి హాజరైనా లేదా అధికారిక కార్యక్రమానికి హాజరైనా, గ్జితి వీవ్స్ మీ సొగసును మెరుగుపర్చడానికి సరైన వస్త్రాన్ని అందజేస్తుంది, మేము భారతదేశంలోని ప్రతి ప్రాంతం నుంచి చీరలను సేకరిస్తాము" అని అన్నారు.







# ఛాంపియన్స్ ట్రోఫీకి రంగం సిద్ధం

- **నేటినుండి ప్రతిష్టాత్మక టోర్నీ షురూ**
- **పాకిస్థాన్ వేదికగా ప్రారంభం కానున్న మెగా టోర్నీ**
- **నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తూ ప్రాక్టీస్ చేస్తోన్న ఇండియా**
- **రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలకు ఆఖరు ఐసీసీ టోర్నీ!!**
- **గంభీర్‌కు కీలకం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీ**

ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీకి రంగం సిద్ధమైంది. పాకిస్థాన్ వేదికగా ఈ మెగా టోర్నీ జరగనుంది. ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే క్రికెట్‌ను మరింత ఆసక్తికరంగా మార్చనుంది. పాకిస్తాన్ ఈ మెగా టోర్నమెంట్‌ను నిర్వహిస్తుండగా, భారతదేశం తన మ్యాచ్‌లను యుఎఇలో ఆడనుంది. ఎనిమిది జట్లు రెండు గ్రూపులుగా విడిపోయి సెమీ-ఫైనల్ బెర్త్ కోసం పోటీపడతాయి. టై బ్రేకింగ్ నిబంధనలతో పాటు, ఆసక్తికరమైన మ్యాచ్‌ల కారణంగా ఈ టోర్నమెంట్ క్రికెట్ అభిమానులకు గొప్ప అనుభూతిని అందించనుంది. 017 తర్వాత తిరిగి 2025లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ కోసం క్రికెట్ ప్రపంచం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. ఈ వన్డే ఫార్మాట్ టోర్నమెంట్‌లో ఎనిమిది అత్యుత్తమ జట్లు పోటీపడనున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్స్ పాకిస్తాన్ ఈసారి ఈ మెగా ఈవెంట్‌ను ఆతిథ్యం ఇస్తోంది. ఈ టోర్నమెంట్ 2025 ఫిబ్రవరి 19న కరాచీలో పాకిస్తాన్ %ఏం% న్యూజిలాండ్ మ్యాచ్‌తో ప్రారంభం కానుంది. భారత జట్టు తన మొదటి మ్యాచ్ ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో దుబాయ్‌లో ఆడనుంది. భారతదేశం తన అన్ని మ్యాచ్‌లను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ)లో ఆడుతుండటం విశేషం. మరోవైపు ఇటీవల కాలంలో ఏ టోర్నీకి లేనన్ని వివాదలు ఈ టోర్నీని చుట్టుముట్టాయి. ముఖ్యంగా భారత జట్టు పాక్ లో పర్యటించడంపై పీఠముడి బిగుసుకుంది. ఎట్టకేలకు ఐసీసీ జోక్యం చేసుకుని, హైబ్రీడ్ మోడల్లో ఈ టోర్నీని నిర్వహిస్తోంది. అంటే భారత్ ఆడే మ్యాచ్ లు మాత్రం దుబాయ్ లో మిగతా జట్ల మ్యాచ్ లు పాక్ లోనే జరుగుతాయి. ఇక ఈ ఫార్మాట్ విజయవంతమైతే మరికొంతకాలం వన్డే క్రికెట్ మనుగడ సాగిస్తోంది. ఇప్పటికే చిన్న చితకా జట్లు తప్ప పెద్ద జట్లు వన్డేలను ఎక్కువగా ఆడటం లేదు. గతేడాది భారత్ కేవలం 3 వన్డేలు మాత్రమే ఆడటం గమనార్హం. కాసులు కురిపించే పొట్టి క్రికెట్ తోపాటు క్రేజ్ ఏమాత్రం తగ్గని టెస్టుల నిర్వహణకే బీసీసీఐ, క్రికెట్ ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డులు మొగ్గు చూపుతున్నాయి. ఐదేసి మ్యాచ్ ల చొప్పున టీ20లు, టెస్టు సిరీస్ లను నిర్వహిస్తున్న ఈ బోర్డులు.. వన్డేలను మాత్రం తూతూమంత్రంగా మూడు మ్యాచ్ లతో సిరీస్ లను నిర్వహిస్తున్నాయి. మెగాటోర్నీ విఫలమైతే వన్డేలను కూడా రెగ్యులర్ గా చూసే అవకాశముంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో అభిమానులు వన్డేల పట్ల అంత ఆసక్తితో లేరు. ఈ మెగాటోర్నీ ద్వారా ఏదైనా అద్భుతాలు జరుగుతాయో చూడాలి. కాగా టీమిండియా మ్యాచులు దుబాయ్ లో జరగనున్నాయి. ఈ ట్రోఫీని ఎలాగైనా నెగ్గాలని పట్టుదలతో దుబాయ్ లో అడుగుపెట్టిన భారత జట్టు సాధన ప్రారంభించేసింది. గత రెండు రోజుల నుంచి నెట్స్ లో తీవ్రంగా శ్రమిస్తూ ప్రాక్టీస్ చేస్తోంది. అయితే కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, మహ్మద్ షమి, హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, శ్రేయస్ అయ్యర్ వంటి స్టార్ ప్లేయర్స్ ఈ ఛాంపియన్స్ ట్రోఫీ బరిలో దిగనున్నారు. కానీ గత కొంత కాలంగా వీరంతా నిలకడగా రాణించలేకపోతున్నారు. రీసెంట్ గానే ఇంగ్లాండ్ పై వన్డే సిరీస్ తో పాటు రంజీ ట్రోఫీతో కాస్త ఫామ్ లోకి వచ్చారు. ఈ క్రమంలోనే ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ కోసం జట్టులోని ప్రతీ ఆటగాడు సాధనలో



తీవ్రంగా చెమటోడ్చుతున్నారు. వికెట్ కీపర్ కమ్ బ్యాటర్ కేఎల్ రాహుల్ భారీ షాట్లు బాదడంపై ఫోకస్ పెట్టాడు. ప్రతీ బంతినీ సిక్స్ బాదేందుకు ప్రయత్నించాడు. 5 లేదా 6వ స్థానంలో అతడు బరిలోకి దిగే అవకాశం ఉంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మకు పేసర్ మహ్మద్ షమి, అర్ష్‌దీప్ సింగ్ బంతులు సంధించారు. ఆ తర్వాత శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్య ఆడారు. శ్రేయస్ పవర్ హిట్టింగ్‌పై బాగా ఫోకస్ పెట్టాడు. ఆదివారం ప్రాక్టీస్ సెషన్ లో హార్దిక్ పాండ్య బాదిన బంతి తగిలి గాయపడిన పంత్.. సోమవారం నెట్ సెషన్ లో అసౌకర్యంగా కనిపించాడు. వికెట్‌కీపింగ్, ఫీల్డింగ్ ప్రాక్టీస్ చేయలేదు. బ్యాటింగ్ కూడా అంతగా చేయలేకపోయాడు.

మరోవైపు రోకోగా పేరు గాంచిన భారత వన్డే, టెస్టు కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లకు ఇదే ఆఖరు ఐసీసీ టోర్నీగా నిలవనుంది. ఇప్పటికే వీళ్ల ఫామ్, ఆటతీరు అంతంతమాత్రంగా ఉండటంతో మరో ఐసీసీ టోర్నీలో బరిలోకి దిగే అవకాశం లేదని తెలుస్తోంది. వచ్చే ఏడాది 2026 టీ20 ప్రపంచకప్ ఉన్నా, ఆ ఫార్మాట్ కు వీరిద్దరూ ఇప్పటికే గుడ్ బై చెప్పారు. ఇక వన్డే ప్రపంచకప్ 2027లో ఉన్నా, అప్పటివరకు ఫామ్ కాపాడుకుని, ఇదే ఉత్సాహంతో వీరిద్దరూ బరిలోకి దిగేది డౌటే. అప్పటికి రోహిత్ 40వ పడిలోకి చేరుకోగా, కోహ్లీ 39వ పడిలోకి ప్రవేశిస్తాడు. దీంతో ఈ టోర్నీలో సత్తా చాటి, మరో ఐసీసీ టోర్నీని ముద్దాడాలని ఈ ద్వయం భావిస్తోంది. ఒకవేళ ఈ టోర్నీని భారత్ నెగ్గితే, వీరిద్దరి నుంచి ఆశ్చర్యకరమైన నిర్ణయాలు (రిటైర్మెంట్)లాంటివి కూడా రావచ్చు. గతేగాది న్యూజిలాండ్, ఆస్ట్రేలియా జట్ల చేతిలో చావుదెబ్బ తిన్న భారత్.. ఈ ఏడాది ఇంగ్లాండ్ పై లిమిటెడ్ ఓవర్ల క్రికెట్ సిరీస్ ల్లో సత్తా చాటింది. ప్రస్తుతానికి గంభీర్ పరిస్థితి బాగానే ఉన్నా, మెగాటోర్నీలో టీమ్ విఫలమైతే మాత్రం అతని భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. గతేడాది ప్రదర్శనపై ఇప్పటికే గంభీర్ పై వ్యతిరేకత రాగా, ఈ మెగాటోర్నీలో స్థాయికి తగ్గ ఆటతీరు ప్రదర్శించడం తప్పనిసరి. లేకపోతే అతనిపై వేటు తప్పకపోవచ్చు. ఈ టోర్నీలో జట్ల విషయానికొస్తే, బలహీన జట్టుతో ఆస్ట్రేలియా బరిలోకి దిగుతోంది. ఐసీసీ టోర్నీ అంటే రెచ్చిపోయే ఈ జట్టును ఏమాత్రం తక్కువ అంచనా వేయకూడదు. గత కొంతకాలంగా ఆటతీరుతో విమర్శల పాలవుతున్న ఇంగ్లాండ్.. వన్డేల్లో ప్రమాదకరమైన జట్టు. హిట్టర్లతో నిండిన ఈ జట్టు తమదైన రోజున ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తుంది. సౌతాఫ్రికా బలంగానే ఉన్నా, బ్యాడ్ లక్కును జేబులో పెట్టుకుని తిరుగుతుంది. ఈ సారైన ఐసీసీ టోర్నీని దక్కించుకోవాలని భావిస్తోంది. ఆఫ్ఘనిస్థాన్ మ్యాగ్జిమం నాకౌట్ వరకు చేరవచ్చు.

ఆతిథ్య పాక్.. బలహీనంగానే కనిపిస్తున్నా.. సొంతగడ్డ అనుకూలత కలిసి రావచ్చు. అస్థిరమైన ఆటతీరుకు కేరాఫ్ అడ్రస్ అయిన పాక్.. ఎప్పుడెలా ఆడుతుందో చెప్పడం కష్టం. న్యూజిలాండ్ ఇటీవల మంచి ఆటతీరును కనబరుస్తున్న ఫైనల్లో తడబడే అలావాటుంది. ఈ బలహీనతకు చెక్ పెట్టాలని భావిస్తోంది. ఆఫ్ఘాన్ లాగే ఆటలో అరటిపండులా ఈ జట్టును పేర్కొనవచ్చు. మ్యాగ్జిమం నాకౌట్ కు చేరే అవకాశముంది, కానీ కష్టమే. ఇక టైటిల్ ను దక్కించుకోడానికి అన్ని రకాలుగా భారత్‌కు అవకాశాలు న్నాయి. పటిష్టమైన బ్యాటింగ్, బౌలింగ్ లైనప్, జట్టు నిండా ఆల్ రౌండర్లు, ఒకే వేదిక పై టోర్నీ అంతా ఆడటం, జట్టంతా సూపర్ ఫామ్‌లో ఉండటం సానుకూలాంశాలు. అయితే స్థాయికి తగ్గ ఆటతీరు ప్రదర్శిస్తే టోర్నీని ఈజీగా కైవసం చేసుకుంటుంది. ఈనెల 19 నుంచి పాక్-కివీస్ మ్యాచ్ తో టోర్నీ ప్రారంభమవుతుండగా, 20న బంగ్లాదేశ్, 23న పాక్, మార్చి 2న న్యూజిలాండ్ తో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది.





## వాస్తవికంగా ఏఐ టెక్నాలజీ

ప్రస్తుతం సోషల్ మీడియా ఏ రేంజ్‌లో మారిపోయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) వల్ల క్రియేటివ్ వీడియోలు విపరీతంగా పెరిగాయి. సెలబ్రిటీల లుక్స్ మార్చడం, పాత సినిమాలను నయా తరహాలో రీ క్రియేట్ చేయడం, ఫన్నీ ఎడిట్స్ చేయడం రెగ్యులర్ గా వైరల్ అవుతున్నాయి. తాజాగా 'స్పిరిట్' సినిమా మీద ఓ ఏఐ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియో ప్రభాస్ ఫ్యాన్స్‌తో పాటు సినిమా లవర్స్‌కి మంచి ఎంటర్టైన్‌మెంట్ అందిస్తోంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా రూపొందుతున్న 'స్పిరిట్' మూవీ గురించి తెలిసిందే. ఇందులో ప్రభాస్ ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా నటించబోతున్నాడు. ప్రాజెక్ట్ అధికారికంగా అనౌన్స్ అయినప్పటి నుంచే ఇందులో విలన్ ఎవరు? అనే చర్చ నడుస్తూనే ఉంది. అయితే కొంతమంది అభిమానులు కొరియన్ నటుడు డాన్ లీ (డాంగ్ సియోక్) అయితే బాగుంటుందని అప్పటినుంచి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడు వారి ఊహకు ఏఐ టచ్ ఇవ్వడంతో అందరికీ నవ్వులు పుట్టిస్తోంది. ఈ వైరల్ వీడియోలో మొదటిగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రభాస్‌కి కథ చెబుతున్నట్లు చూపించారు. తరువాత యాక్షన్ మోడ్‌లోకి వెళ్లి, పోలీస్ గెటప్‌లో ప్రభాస్‌ను శత్రువులతో తలపడేలా సీన్ కట్ చేశారు. అంతలో డాన్ లీ విలన్ ఎంట్రీ. ఇద్దరి మధ్య చిన్న ఫైట్ సీక్వెన్స్‌లను కలిపి ఏఐ టెక్నాలజీతో వాస్తవికంగా తీర్చిదిద్దారు. అయితే ఇదే ఫన్నీగా మారిపోయింది. కట్ చేస్తే.. షూటింగ్ పూర్తయిన తర్వాత ప్రభాస్ ఇంట్లో ఫుడ్ సీన్. షూటింగ్ లో భాలు తిన్న డాన్ లీ, ప్రభాస్ ఇంట్లో అతిథిగా వచ్చి రుచికరమైన భోజనాన్ని ఎంజాయ్ చేస్తున్నట్లు చూపించారు. ప్రభాస్ సినిమాల షూటింగ్‌కి ప్రత్యేకంగా ఫుడ్ స్పెషల్ టాక్ ఆఫ్ ది టౌన్ అవుతుంటుంది కాబట్టి, ఇదీ సహజంగా కనెక్ట్ అయ్యేలా ఉంది. డాన్ లీ భీకరమైన విలన్ అయినా ఫుడ్ ముందు మాత్రం పూర్తిగా ఓడిపోయినట్లు వీడియో కట్ చేయడం మెయిన్ హైలైట్.

## వాయు వేగంతో మెగా ప్రాజెక్ట్

మెగాస్టార్ చిరంజీవి 157వ చిత్రం అనీల్ రావిపూడి దర్శకత్వంలో లాక్ అయిన సంగతి తెలిసిందే. వేసవిలో సినిమా మొదలవుతుందని ఇప్పటికే చిరంజీవి ప్రకటించారు. ఇప్పటికే స్టోరీ లాక్ అయింది. ఈ నేపథ్యంలో అనీల్ ప్రీ ప్రొడక్షన్ పనులు మరింత వేగవంతం చేసాడు. చిరంజీవి విశ్వంభర షూటింగ్ కూడా క్లైమాక్స్‌కి రావడంతో? వీలైనంత త్వరగా ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేయాలని అనీల్ రేయింబవళ్లు ఇదే ప్రాజెక్ట్ పై పని చేస్తున్నాడు. దీనిలో భాగంగా ఓ ఇంట్రెస్టింగ్ అప్ డేట్ అందింది. ఇప్పటికే మ్యూజిక్ సిట్టింగ్స్ కూడా ప్రారంభమయ్యాయి. భీమ్స్ నాలుగు పాటలకు సంబంధించి కంపోజింగ్ కూడా పూర్తి చేసాడని సమాచారం. అటు నటీనటుల ఎంపిక పనులు కూడా అంతే వేగంగా జరుగుతున్నాయి. ఇది పూర్తిగా కామెడీ ఎంటర్ టైనర్ అని చిరంజీవి లీక్ ఇచ్చేసారు. మెగాస్టార్ కూడా కామెడీ జనాల్లో సినిమాలు చేసి చాలా కాలమవుతుంది. దీంతో ఆయా పాత్రలకు ...చిరంజీవి టైమింగ్ ని మ్యాచ్ చేసే నటీనటుల్ని ఎంపిక చేస్తున్నారు. అనీల్ సినిమా అంటే బడ్జెట్ లోనే ఉంటుంది. ఓవర్ ది బడ్జెట్ ఎప్పుడూ ఉండదు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు తెచ్చే కథలే అనీల్ సక్సెస్ అన్నది తెలిసిందే. తాజాగా మెగాస్టార్ ప్రాజెక్ట్ విషయంలోనే అనీల్ అదే స్ట్రాటజీతో ముందుకెళ్తున్నారుట. ప్రీ ప్రొడక్షన్ పనుల కోసం అనవసరమైన , అదనపు ఖర్చులు లేకుండా పిన్ టూ పిన్ జాగ్రత్త పడుతున్నాడుట. నిర్మాత పెట్టే ప్రతీ రూపాయికి అనీల్ జవాబు దారీ తనంతో ఎంతో జాగ్రత్తగా ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది.




## హిట్3లో అడవిశేష్



నాని ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా హిట్ ది థర్డ్ కేస్. శైలేష్ కొలను దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాను నాని తన సొంత బ్యానర్ అయిన వాల్ పోస్టర్ సినిమాస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న విషయం తెలిసిందే. శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమా మే 1 న ప్రేక్షకుల ముందుకు రానున్నట్టు ఇప్పటికే మేకర్స్ అనౌన్స్ చేశారు. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ గా ఆడియన్స్ నుంచి మంచి ఆదరణ పొందిన హిట్ ఫ్రాంచైజ్ సిరీస్ నుంచి ఎప్పుడెప్పుడు మూడో భాగం రిలీజవుతుందా అని అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పవర్‌ఫుల్ యాక్షన్ థ్రిల్లర్ గా రూపొందుతున్న హిట్3పై అందరికీ భారీ అంచనాలే ఉన్నాయి. దీంతో హిట్3 ను నాని భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. హిట్ ది ఫస్ట్ కేస్ లో విశ్వక్ సేన్ హీరోగా కనిపించగా, హిట్ ది సెకండ్ కేస్ లో అడివి శేష్ హీరోగా కనిపించాడు. ఇప్పుడు హిట్ ది థర్డ్ కేస్ లో నాని నటిస్తున్నాడు. హిట్3లో నాని అర్జున్ సర్కార్ గా చాలా పవర్‌ఫుల్ పోలీసాఫీసర్ గా కనిపించనున్నట్టు హిట్2 క్లైమాక్స్ లోనే క్లారిటీ ఇచ్చారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా షూటింగ్ దాదాపు క్లైమాక్స్ దశకు వచ్చింది. తాజా సమాచారం ప్రకారం, హిట్3లో అడివి శేష్ కీలక పాత్రలో కనిపించనున్నట్టు తెలుస్తోంది. అడివి శేష్ కోసం హిట్3 లో డైరెక్టర్ శైలేష్ చాలా బలమైన పాత్ర రాశాడని, ఆ పాత్ర కనిపించినప్పుడు ఆడియన్స్ తప్పకుండా సర్‌ప్రైజ్ ఫీలవుతారని తెలుస్తోంది. దీంతో ఇప్పుడు హిట్3పై అంచనాలు ఇంకాస్త పెరిగాయి. సరిపోదా శనివారం సినిమాతో సక్సెస్ అందుకున్న నాని, ఇప్పుడు హిట్3 సినిమాను చేస్తూనే మరోవైపు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ది ప్యారడైజ్ సినిమాను చేస్తున్నాడు.






## గ్లోబల్‌స్టార్ కోసం లెక్క తప్పుతున్నాడా?

లెక్కలమాస్టర్ లెక్కే వేరు. ఆయన ఏది చేసినా ఒక లెక్క ప్రకారమే చేస్తారు. ఇంతకీ ఏమిటా లెక్క అంటే... సుకుమార్ కు ఓ స్పెషాలిటీ ఉంది. తన సినిమాల్లో హీరో పక్కన ఒక్క హీరోయిన్నే చూపిస్తాడు. ఇంకా చెప్పాలంటే ఇద్దరు హీరోలకు ఒక్క హీరోయిన్నే తీసుకుంటాడు. అంతేకాదు, తాను ఇప్పటివరకు చేసిన ఏ సినిమాలోనూ సుకుమార్ ఆల్రెడీ వర్క్ చేసిన హీరోయిన్ తో మళ్లీ వర్క్ చేయలేదు. పుష్ప సినిమా విషయం వేరు. ఎందుకంటే పుష్ప కథను ముందుగా ఒకే సినిమాగా రిలీజ్ చేద్దామనుకున్నారు కానీ నిడివి ఎక్కువ అవడంతో పుష్ప2 కూడా చేయాల్సి వచ్చిందని సుకుమార్ ఆల్రెడీ చెప్పాడు. కాబట్టి పుష్ప1, పుష్ప2లో రష్మిక నటించింది కదా అనే అవకాశం లేదిక్కడ. అది మొత్తం ఒకే కథ కాబట్టి ఆ కథలో రష్మికనే కనిపించింది. అల్లు అర్జున్ తో కలిసి పుష్ప2 తో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్న సుకుమార్, ఆ సినిమాతో బాక్సాఫీస్ వద్ద రికార్డులను సృష్టించాడు. పుష్ప2తో సుకుమార్ రేంజ్ ఇంటర్నేషనల్ లెవెల్ లోకి వెళ్లింది. పుష్ప2 తర్వాత సుకుమార్ తన తర్వాతి సినిమాను గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తో చేయనున్నాడనే విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమా గురించి ఎన్నో వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ మూవీ కోసం సుకుమార్ ఇప్పటివరకు తాను పాటిస్తున్న హీరోయిన్ సెంటిమెంట్ ను పక్కనపెట్టబోతున్నాడని తెలుస్తోంది. రామ్ చరణ్ తో సుకుమార్ చేయబోయే పాన్ ఇండియా మూవీ కోసం హీరోయిన్ గా పుష్ప హీరోయిన్ అయిన రష్మిక మందన్నాని తీసుకోవాలని సుకుమార్ ఆలోచిస్తున్నాడట. ఆయనకు హీరోయిన్ ను రిపీట్ చేయడం ఇష్టం లేకపోయినా పుష్ప1, పుష్ప2లో రష్మిక నటనకు ఫిదా అయిన సుకుమార్, రామ్ చరణ్ కోసం తన సెంటిమెంట్ ను పక్కనపెట్టి మరీ రష్మికను తీసుకోవాలనుకుంటున్నాడట. దానికి తోడు రష్మిక కు కూడా ఎలాగూ నేషనల్ వైడ్‌గా మంచి గుర్తింపు ఉంది కాబట్టి ఆమె ఈ సినిమాలో నటిస్తే సినిమాకు కూడా ప్లస్ అవుతుంది.



## బ్లాక్‌లో బాలన్

భూల్ భూలైయా 3-లో నటించిన విద్యాబాలన్ అత్యుత్తమ నట ప్రదర్శనతో హృదయాలను గెలుచుకున్నారు. కెరీర్ లో ఎన్నో వైవిధ్యమైన పాత్రల్లో నటించిన బాలన్, ఈసారి కూడా పెద్ద తెరపై వైవిధ్యమైన పాత్రతో తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఇది బాలన్ కి కెరీర్ పరంగా చాలా కీలకమైన సమయం. వరుసగా సినిమాలకు సంతకాలు చేస్తోంది. అదే సమయంలో బాలన్ వరుస ఫోటోషూట్లు వెబ్‌లో దుమారం రేపుతున్నాయి. ఈ బ్యూటీ తదుపరి ఏ సినిమాలో నటిస్తోంది అనేది అటుంచితే, ఇప్పటికి ఘాటైన ఫోటోషూట్లను షేర్ చేస్తూ యూత్‌లో తన బోల్డ్ ఇమేజ్ ని కాపాడుకుంటోంది. తాజాగా విద్యా బాలన్ తన టోన్డ్ బాడీ అందాలను ఆవిష్కరిస్తూ గుబులు రేపుతోంది. ఇన్‌స్టాలో షేర్ చేసిన ఈ ఫోటోషూట్ ఇప్పుడు నెట్‌లో వైరల్‌గా మారుతోంది. కాంజీవరం చీరలో లేదా బ్రీజీ లినెన్ చీరలో కనిపించినా బాలన్ కి అవి వందశాతం యాప్ట్. కానీ అందుకు భిన్నంగా పూర్తి మోడ్రన్ దుస్తుల్లోను బాలన్ అంతే అందంగా కనిపిస్తుంది. ఈ బ్యూటీ మోడ్రన్ అటైర్ కి అంతే బాగా సూటబుల్. విద్యా బాలన్ బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్న ఎత్నిక్ ఫ్యాషన్ బ్రాండ్ - షోబితం- బెంగళూరు స్టోర్ ఇటీవల ప్రారంభమైంది. అక్కడ అభిమానులు చీరలు ధరించి కనిపించారు. బనారసి సిల్క్ చీర ధరించి, తన అమ్మమ్మ తన మొదటి చీరను బహుమతిగా ఇచ్చిన జ్ఞాపకాలను, ముంబైలోని చెంబూర్‌లో పెరిగిన జ్ఞాపకాలను బాలన్ ఈ సందర్భంగా గుర్తుచేసుకుంది. మీ సినిమాల విషయానికి వస్తే, లుక్ పరంగా తీసుకునే జాగ్రత్తలు ఎలా ఉంటాయి? అని తాజా ఇంటర్వ్యూలో ప్రశ్నించగా బాలన్ సమాధానం ఆలోచింపజేసింది. నేను ఒక పాత్రపై పని చేస్తున్నప్పుడు, ఆ పాత్ర ఏమి ధరిస్తుందో నిర్దేశిస్తుంది. నాకు కచ్చితంగా ఒక ధృక్కోణం ఉంటుంది. ప్రతి సినిమాలో నేను వేరే పాత్రను పోషిస్తున్నప్పటికీ, నా వ్యక్తిత్వానికి సరిపోని వస్తువులను నేను ధరించలేను.





## ఖైదీ2లో విశ్వనటుడు

ఖైదీ 2 పనులు దర్శకుడు వేగవంతం చేసిన సంగతి తెలిసిందే. లోకేష్ కూలీ షూటింగ్ నుంచి రిలీవ్ అవ్వగానే? పూర్తి స్థాయిలో ఖైదీ 2 వర్క్ లో బిజీ అవుతారు. అయితే ఈలోగా బ్యాకెండ్‌లో పూర్తి చేయాల్సిన పనులన్నింటిని అతడి టీమ్ ముగిస్తుంది. దీనిలో భాగంగా ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.

ఇప్పటికే సినిమాలో రోలెక్స్ పాత్రలో యధావిధిగా సూర్య కంటున్యూ అవుతాడనే ప్రచారంలో ఉంది. తాజాగా ఖైదీ2-లోకి విశ్వనటుడు కమల్ హాసన్ కూడా ఎంట్రీ ఇస్తున్నట్లు సమాచారం. ఇందులో కమల్ హాసన్ ఓ గెస్ట్ రోల్ పోషిస్తున్నారుట. ఈ సినిమా క్లైమాక్స్ లో - విక్రమ్ 2కి లీడ్ ఇచ్చేలా కమల్ హాసన్ పాత్ర ఉంటుందని అంటున్నారు. దానికి సంబంధించి తలపతి విజయ్ తో వాయిస్ ఓవర్ ఇప్పించాలని లోకేష్ ప్లాన్ చేస్తున్నాడుట. - ఖైదీ, విక్రమ్, లియోల తర్వాత లోకేష్ యూనివర్స్ నుంచి వస్తోన్న చిత్రమిది. ఖైదీ 2కి ఎలా లింక్ అయ్యాయి? అన్నది లోకేష్ చూపించనున్నాడుట. దీనిలో భాగంగానే రోలెక్స్ రోల్ ఎంటర్ అయింది. విక్రమ్ ని కూడా అందుకే తెరపైకి తెస్తున్నారు. ఇంకా సినిమాలో చాలా పాత్రలు ఎంటర్ అయ్యే అవకాశం ఉంది. వాటితో పాటు కొత్త పాత్రలు అదనంగా కలుస్తాయి. అందతా స్క్రిప్ట్‌ని బట్టి ఉంటుంది.


Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**